నేటి దినపత్రిక

# సూర్య

www.surya.com

శనివారం
20 జులై
2024
పేజీలు 8

## అమరావతి

గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్








- విచారణ జరపకుండానే వ్యక్తిగత హత్యగా గుర్తించిన పోలీసులు
- భారీ బందోబస్తు మధ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన జగన్
- హత్యలు ఆత్మహత్యలతో అట్టుడికిపోతున్న ఏపీ
- ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయినా టిడిపి
- రషీద్ కుటుంబ సభ్యుల ఓదార్పులో జగన్

# రషీద్ ది రాజకీయ హత్యే..!



రషీద్ ది రాజకీయ హత్యని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని రషీద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. రషీద్ అనే వ్యక్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉండేవాడని అతనిపై ఎటువంటి నేరచరిత్ర లేదని ఎటువంటి కేసులు లేనప్పటికీ ,కుటుంబ సభ్యులను అభాసిపాలు చేస్తూ అతనిపై కేసులునట్టుగా సృష్టించడం బాధాకరమని తెలిపారు. కేవలం టిడిపి కార్యకర్త జిలాని పై మాత్రమే కేసు పెట్టారని ఇది రాజకీయ హత్య గనుక స్థానిక ఎమ్మెల్యే ఆంజనేయులు ప్రోద్బలం తోనే జిలాని హత్య చేశాడని, అందుకుగాను జీవి తోపాటు మరో ముగ్గురు టిడిపి నాయకులు పై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.

... 3లో..

## ఫేక్ ప్రచారానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్

### మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** వినుకొండలో వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను టీడీపీకి ఆపాదించడం సిగ్గుచేటు అని, సొంత బాబాయిని చంపి నారాసుర రక్తచరిత్ర అంటూ టీడీపీపై తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్‌ది అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. వినుకొండలో జరిగిన హత్యకు ముఖ్యకారకుడు జగనేనని, వైసీపీ హయాంలో రషీద్, జిలానీల మధ్య జరిగిన గొడవలపై జగన్ చర్యలు తీసుకుని ఉంటే.. నేడు ఈ హత్య జరిగేదా?



మిగతా 3లో..

## భారీ వర్షాలు, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**గన్నవరం, జూలై 19, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భారీ వర్షాలు, వరదల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన గన్నవరంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి రెవెన్యూ డివిజన్ల అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భారీ వర్షాలు, వరదల పట్ల తీసుకోవలసిన ముందస్తు చర్యలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు, వరదలు సంభవించే అవకాశం ఉందని, వాతావరణ శాఖ హెచ్చరికలు, పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా కృష్ణానది పరివాహక లోతట్టు ప్రాంతాలు, లంక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాకలు, పూరీళ్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని,

మిగతా 3లో..

## మొండిగేటు రైల్వే అండర్ డ్రైన్ కాలువ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి: ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా మేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు తూర్పు నియోజకవర్గానికి అత్యవసరంగా ఉన్న మొండిగేటు రైల్వే అండర్ డ్రైన్ కాలువ బ్రిడ్జి వెడల్పు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాటనికి తగు చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణని కోరేరు. శుక్రవారం గుంటూరు పట్టాభిపురంలోని డిఆర్ఎం ఆఫీసులో మర్యాదపూర్వకంగా డివిజనల్ రైల్వే మేనేజర్ రామకృష్ణ గారిని కలిశారు. ఈ సందర్భంగా

మిగతా 3లో..

## శాకంబరీ అలంకారం లో దర్శనమిచ్చిన శ్రీ గంగా పార్వతి సమేత నాగేశ్వర స్వామి



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామంలోని శ్రీ గంగా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి దేవస్థానం లో ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం అమ్మవారు శాఖాంబరి అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు . శాఖంబరి అలంకరణ చేయడంతో శ్రీ గంగా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి శాఖంబరి అవతారంలో గ్రామంలోని మహిళలు భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ అర్చకులు యుగంధర్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు .ఈ సందర్భంగా యుగంధర్ శర్మ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి దేవస్థానం నందు గత దశాబ్దం పైబడి. శాఖంబరి దేవిగా అలంకరణ చేయడం జరుగుతుందన్నారు .ప్రత్యేకంగా అమ్మవారికి ఆకుకూరలు వివిధ రకాల ఫలాలు కూరగాయలతో అలంకరణ చేయడం జరిగిందన్నారు . ముందుగా విఘ్నేశ్వర పూజ పంచామృత అభిషేకము అమ్మవారికి సహస్రనామ స్తోత్రం శతనామావళి కుంకుమార్చన పూజలు నిర్వహించామన్నారు. అమ్మవారు మరుసటి రోజు శనివారం ఉదయం 11:00 వరకు శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని భక్తులు విధిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

## బోనాల ఉత్సవం సందర్భంగా మహంకాళి అమ్మవారి దేవస్థానం నందు వాహన పూజలు రద్దు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నందు ఈనెల ఆదివారం 28 తేదీన అమ్మవారి బోనాల ఉత్సవం సందర్భంగా దేవాలయం నందు వాహన పూజ లు నిలిపివేయడం జరిగిందని ఆలయ అధికారి డిసిహెచ్ రెడ్డి తెలిపారు. 28 న ఆదివారం అమ్మవారి బోనాల ఉత్సవం నకు భక్తులు వేలాదిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసినదిగా ఆలయ ఈవో డిసిహెచ్ రెడ్డి ,ఫౌండర్ ట్రస్ట్ దేవ భక్తుని రంగ ప్రసాద్ ఆలయ అర్చకులు తారకనాథ్ ,సుబ్రమణ్య శర్మ మణిశర్మ ,ప్రదీప్ శర్మలు తెలిపారు.

## గ్రామ మహిళా పోలీస్ సిబ్బందితో మీటింగ్

**నేరాల నియంత్రణ, గ్రామ సమాచార సేకరణలో చురుకుగా ఉండాలి**

**రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు సూచన**



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరి రూరల్ పరిధిలోని గ్రామలకు చెందిన గ్రామ మహిళా పోలీస్ సిబ్బందితో రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరిగే చట్ట విరుద్ధ కార్యకలాపాల గురించి రౌడీ షీటర్ల కదలికల గురించి గ్రామంలో నెలకొన్న పరిస్థితుల గురించి తనకు సమాచారం అందించాలని కోరారు. గ్రామస్తులు వారి వారి గృహ నివాసాలకు వర్తక సముదాయాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ,తద్వారా నేరాల నియంత్రణతో పాటు , నేరాలు ఛేధించడం లో కూడా తోడ్పాటు గా ఉంటుందని తెలియజేసారు.

## నూతన ఎస్పీ సతీష్ కుమార్ ను కలిసిన కత్తెర దంపతులు



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా నూతన ఎస్పీగా బాధ్య తలు చేపట్టిన సతీష్ కుమార్ ను ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆమె భర్త తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ శుక్రవారం గుంటూరు ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ కు శాలువా కప్పి పుష్పగుచ్చెం అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు.

# అభివృద్ధికి ఆటంకంగా మారిన ఆక్రమణలు

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ ..గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామం నానాటికి అభివృద్ధి చె 0దక. ఆమడ దూరంలో ఉంది. పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన దుగ్గిరాల మాత్రం అభివృద్ధికి నోచుకోక పోవడం విచారకరం. గ్రామంలో సుమారు పదివేల మంది ఓటర్లు ఉన్నప్పటికీ అభివృద్ధి పరంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లేక ప్రజలు ఇక్కట్లు గురవుతున్నారు. గ్రామంలో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ క్షీణించడం పారిశుధ్యం పడకేస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకున్న దాఖలాలు కరువైనాయి అంటున్నారు . దుగ్గిరాల గ్రామంలో డ్రైనేజీ లేక రోడ్లపై మురుగునీరు ప్రవహించడంతోపాటు గ్రామంలోని ప్రధానమైన రహదారిని ఆక్రమించుకుని కట్టడాలు నిర్మించడంతో రహదారి. చిన్నా భిన్నమై రాకపోకలకు పలు అసౌకర్యానికి గురవుతున్నారు. అసలే అంతంత మాత్రం గానున్న రోడ్లపైకి మురుగునీరు పారుదల కావడంతో ప్రజలు రోగాల పాలవుతున్నారని లబోదిబో అంటున్నారు .మరోవైపు దుగ్గిరాల గ్రామానికి మూడు వైపులా ప్రధాన కాలువలు ఉండి నీరు ఉదృతంగా ప్రవహించడంతో వర్షాకాలంలోనూ లోతట్టు ప్రాంతాలలో నీరు చేరి నిల్వ ఉండడంతో మురిగినీటికి దుగ్గిరాల కేంద్ర బిందువుగా మారింది .డ్రైనేజీలో చెత్త చెదారం పేరుకుపోయి నీరు సక్రమంగా పారుదల కాక రోడ్లపై చినుకు పడితే చిచ్చు రేగే విధంగా చినుకులుగా మురుగనీరు చింది మీద పడటంతో ప్రయాణికులు వాహనదారులు ప్రజలు ఆగ్రహం చెందుతున్నారు దీనికి తోడు ఓపెన్ డ్రైనేజీ కావడంతో డ్రైనేజీని ఆక్రమించుకుని కట్టడాలు కట్టడంతో అధికారులు కట్టడాలను కట్టడి చేయడంలో పూర్తిస్థాయిలో విఫలం కావడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజీ కనుమరుగవుతున్నప్పటికీ పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడంలేదనే. మాట ప్రజల నోట బలంగా విన వస్తుంది. గ్రామంలోని జండా చెట్టు నుండి బయలుదేరిన డ్రైనేజీ వ్యవస్థ గ్రామం నడిబొడ్డున ఉన్న జంపాల కళ్యాణ మండపం వరకు వచ్చేసరికి పూర్తిస్థాయిలో మూసుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది .అక్కడ నుండి మురుగునీరు పారుదల అయ్యేందుకు కాలువ సక్రమంగా లేకపోవడంతో పాటు కాలువ వెంబడి చెట్లు పెరిగి డ్రైనేజీ మూసుకుపోయి రాను రాను బాలికల పాఠశాల వరకు వచ్చేసరికి పూర్తిస్థాయిలో కుదించుకుపోయింది. జంపాల కళ్యాణమండపం దగ్గరనుంచి బాలికల పాఠశాల వరకు ఉన్న డ్రైనేజీని ఆక్రమించి కట్టడాలు కట్టడంతో. పంచాయితీ అధికారులు పట్టించుకోనందున డ్రైనేజీ సక్రమంగా లేక మురుగునీరు నిలబడిపోయి లోతట్టు ప్రాంతాల్లోకి నీరు పారుదల





అవుతుందంటూ పరిసరాల నివాసితులు లబోదిబో మంటున్నారు . ఈ విషయంపై పంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం శూన్యం కావడంతో యధావిధిగా డ్రైనేజీని మూసుకుపోయే విధంగా కట్టడాలు కట్టడంతోనీటి రాకపోకలు. నిలిచిపోయేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. గ్రామంలో రోడ్ల వ్యవస్థ కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో మెరుగుపడ.క ప్రజలు ,బాటసారిలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన రహదారి సక్రమంగా లేక గుంతలు గుంతలుగా ఏర్పడి వర్షాకాలంలో వర్షపు నీరు గుంతల వద్ద నిలబడి వాహనాలకు పెద్ద తటా కం లా ప్రత్యక్ష కావడంతో వాహనదారులు. తీవ్ర అసకోర్యానికి గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు చిన్నా భిన్నం కావడంతో దోస్త్ ఆధ్వర్యంలో రోడ్లపై ప్యాచ్ వర్క్ గా మెటల్ వేసినప్పటికీ పూర్తిస్థాయిలో రోడ్లు మెరుగుపడక ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్నట్లుగా దుగ్గిరాల అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నదంటున్నారు .దుగ్గిరాల పాత. లాకు ల దగ్గర నుంచి కొత్త లాకుల వరకు రోడ్డు అస్తవ్యస్తంగా ఉండి గుంటలు గుంటలుగా ఏర్పడడంతో పాటు ఉన్న రోడ్ ను ఆక్రమణదారులు ఆక్రమించుకొని కట్టడాలు కట్టడంతో రాకపోకలు కూడా పూర్తిస్థాయిలో స్తంభించి రోడ్లపై ఏపీఎస్ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా తప్పుకునేందుకు వీలు లేని సందర్భాల్లో రోడ్లపైనే మొరాయించిన సంఘటన లుమెండుగానే ఉన్నాయి . ఇకనైనా మారిన ప్రభుత్వంలో అధికారులు పాలకులు ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే ప్రక్రియలో భాగంగా రోడ్లను ఆక్రమించుకుని నిర్మించిన కట్టడాలను సమూలంగా పెకలించి ,ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి ప్రజలకు మేలైన సౌకర్యాలు ఏర్పాటు చేసి దుగ్గిరాల ప్రాంతాన్ని , అభివృద్ధి చేయాలంటూ గ్రామంలోని ప్రజలు పరిసర గ్రామ ప్రజలు ఉద్యోగస్తులు వ్యాపార వర్గాలు పదేపదే కోరుకుంటున్నారు.

## నవ్యాంధ్ర వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రభు నియామకం



**గుంటూరు సిటీ :** నవ్యాంధ్ర వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ఎస్ఎం సుభాని నేతృత్వంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా లింగంగుంట్ల ప్రభు నీ ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ నవ్యాంధ్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 2015లో ప్రారంభించి ఇప్పటివరకు కూడా ఎన్నో వర్కింగ్ జర్నలిస్ట్ సమస్యలపై పోరాడుతుందన్నారు చిన్న పత్రికలు కేబుల్ చానల్స్ పాత్రికేయ మిత్రులకు అండగా నిలబడి వారికి అక్రిడేషన్లు కోసం జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. సమాజంలో తమ రాతల చేత ప్రజలను చైతన్యవంతం చేసే పాత్రికేయ వృత్తిలో ఉంటూ దశాబ్దాలుగా సామాజిక సేవలో ఉన్న అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టులకు ఇవ్వాల్సిన గౌరవంతో అనేకమంది అనుభూతులైన జర్నలిస్టులను అసోసియేషన్ తరపున సన్మానించడం జరిగిందన్నారు అలాగే కరోనా సమయంలో పేదలైన వర్కింగ్ జర్నలిస్టు మిత్రులకు సాయం అందించామని స్పష్టం చేశారు.కరోనా మందు అందించే క్రమంలో దాదాపు 300 మంది వర్కింగ్ జర్నలిస్టులకు కరోనా ఆనందయ్య ముందు పంపిణీ చేయడంలో నవ్యాంధ్ర వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ముందుందన్నారు.ఇలాగే ఎన్నుకోబడిన నూతన ప్యానల్ కూడా విలేకరులకు సాయం అందించడంలో ముందుండాలని కోరారు. నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంగుంట్ల ప్రభు మాట్లాడుతూ తాను 2019 నుంచి నవ్యాంధ్ర వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లో పనిచేస్తూ ఉన్నానని కరోనా సమయంలో కరోనాకు బలైన విలేకరుల కుటుంబాలకు అండగా నిలబడడంలో సాయం అందించడంలో అసోసియేషన్ ఉండడం ఆత్మసంతృప్తినిచ్చిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా చిన్న పత్రికలు కేబుల్స్ చానల్స్ విషయంలో ప్రభుత్వ ధోరణి మారట్లేదని అందులో పని చేసే రిపోర్టర్లకు ఎటువంటి వెసులుబాటు కల్పించడం లేదని అక్రిడేషన్ ఇవ్వడం లేదని వారి కొరకు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు పాత్రికేయ వృత్తిపై మక్కువతో ఈ రంగంలో రాణించాలనుకునే గ్రామీణ స్థాయి యువతకి జర్నలిజం పై అవగాహన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందనితెలిపారు. కొత్తగా ఏర్పడిన పానెల్ సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు తనను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ఎం సుభానికి కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన కార్యవర్గంతో అనేక మంచి కార్యక్రమాలతో అసోసియేషన్ ముందుకు తీసుకెళ్తామన్నారు.వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులుగా ప్రభు కార్యదర్శిగా బాలకృష్ణ ఉపాధ్యక్షులుగా నామతోటి దుర్గారావు తోటి వెంకటేష్ అలాగే జనరల్ సెక్రటరీగా షేక్ ఇస్మాయిల్ జాయింట్ సెక్రెటరీగా నాగప్రసాద్ ప్రకాష్ తదితరులు ఎన్నుకోబడ్డారు

## పరిశ్రమలశాఖ కమిషనర్‌ని కలిసిన కేసన శంకరరావు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ గా నూతనముగా బాధ్యతలు స్వీకరించిన చెరుకూరి శ్రీధర్ ను, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు కేసన శంకర రావు కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కేసన శంకర్రావు రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల వారి పారిశ్రామిక అభివృద్ధి కోసం,నూతనంగా రాబోయే పారిశ్రామిక విధానంలో ప్రత్యేక రాయితీలు ప్రవేశపెట్టి, వారు కూడా రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా చేయవలసిందిగా కోరారు. . ఈ రాయితీలు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ఏ విధంగా వర్తిస్తున్నాయో, అదే విధంగా వెనుకబడిన తరగతుల వారికి కూడా ప్రత్యేక సబ్ ప్లాన్ నుండి నిధులు మంజూరు అయ్యేవిధంగాను, పారిశ్రామిక వాడలలోని భూమి ధరలలో కూడా 50 శాతం



రాయితీ వర్తించే విధంగా అమలయ్యేటట్లు చూడవలసినదిగా కోరారు. దీనికి పరిశ్రమల శాఖ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, బలహీన వర్గాలైన బీసీలకు పారిశ్రామిక విధానంలో భాగస్వామ్యం ఉండేలా తగు చర్యలు గైకొంటానని హామీ ఇచ్చారు .

# రషీద్ ది రాజకీయ హత్య

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** లా అండ్ ఆర్డర్ తప్పుదోవ పట్టిందని ఈ హత్యతో వైసిపి నాయకులు ఒక వ్యతిరేకమైన మెసేజ్ను పంపించేందుకే హత్య చేయించారని తెలిపిన ఆయన, రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని ,తాము అధికారంలో ఉన్నప్పుడు ఇటువంటివి జరిగేవి కావని తెలిపారు. 45 రోజుల పాలనలో 36 హత్యలు, 300 అత్యాయత్నాలు, 550 ప్రైవేట్ ఆస్తుల ధ్వంసం, 490 చోట్ల ద్వంశాలకు పాల్పడటంతో పాటు 1000 పైగా దాడులు చేశారని తెలిపారు. టిడిపి నాయకులు వైసిపి నాయకులు పై కేసు నమోదు చేయించడం టిడిపి నాయకుల పై కేసులు నమోదు కాకుండా చూడడం ఎమ్మెల్యేలకు పరిపాటిగా మారిందని ఇటువంటి రాక్షస పాలనకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని, దీనిపై రానున్న మంగళవారం ఢిల్లీలో ఎమ్మెల్సీలు ,ఎంపీలు ధర్నాకు పిలుపునిచ్చారని, ఏపీలో జరుగుతున్న పరిస్థితులను దేశవ్యాప్తంగా తెలియజేసేందుకే ధర్నా చేస్తున్నట్లు తెలిపారు . ఇలాంటి సంఘటనలు దారుణమని దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,కేంద్ర హెూంశాఖ మాత్యులు అమిత్ షా, తో పాటు రాష్ట్రపతి అపాయింట్మెంట్లు తీసుకున్నామని ,వారిని కలిసి పరిస్థితులు వివరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ క్షీణించిందని రాష్ట్రపతి పాలన పెట్టాలని ఆయన కోరారు. టిడిపి నాయకులు వైసీపీ నాయకుడు ఆసిఫ్ బుల్లెట్ బైక్ ను దగ్ధం చేసి ,కనీసం కేసు కూడా పెట్టలేని స్థితిలో అప్పటి వారు ఉండటంతో ,పరిస్థితులను ఇప్పుడు వినియోగించుకునేందుకు టిడిపి నాయకులు ఒడి కడుతున్నారన్నారు. కనీసం అధికారుల సైతం కేసులు పెట్టనివ్వడంలేదని తెలిపిన ఆయన భవిష్యత్తులో కార్యకర్తలకు అండగా ఉంటామని, ఎటువంటి సంఘటనలు జరిగిన వాటిపై హైకోర్టులలో పోరాడనున్నట్లు ఆయన తెలిపారు.

**పోలీసుల నిర్లక్ష్యం అన్న జగన్**

పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఎన్నికల మొదలుకొని నేటి వరకు అనేక దాడులకు టిడిపి నాయకులు పాల్పడుతున్నారని, దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు పల్నాడు జిల్లాలో ఎస్పీగా ఉన్న రవిశంకర్ ను బదిలీ చేసి ఆస్థానంలో మల్లికా కర్న్ను తీసుకురాగా ఆమెను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన ఎన్నికల కమిషన్ ఏవిధంగా పని చేసిందో అర్థమవుతుంది అన్నారు. అనంతరం రెండు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన ఎస్పి శ్రీనివాసరావు సారధ్యంలో రక్షణ కరువైందని కేవలం రెండు రోజుల్లోనే విచక్షణ రహితంగా రషీద్ అనే వ్యక్తిని అతి కిరాతకంగా జిలాని అనే టిడిపి నాయకుడు చంపడం బాధాకరమని, తెలిపిన ఆయన ఎటువంటి విచారణ లేకుండా ఇద్దరు వైసీపీ నాయకులని, వ్యక్తిగత కారణాలే హత్యకు కారణమని అనడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తో నిందితుడికి ఉన్న సాన్నిహిత్యాన్ని ఫోటోలు ద్వారా చూపించారు. హత్య రాజకీయాలపై న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

**ఇచ్చిన హామీలు ఎక్కడ**

జగన్ ముఖ్యమంత్రిగా ఉంటే అన్ని సంక్షేమ పథకాలు అందరికీ ఈపాటికి అందెవని తెలిపారు. అమ్మ ఒడి, డ్వాక్రా రుణాలు, రైతు పెట్టుబడి నీది, లతోపాటు అనేక



సంక్షేమ ఫలాలు ఈపాటికి ప్రజలకు అందేవని , జూన్ దాటి జులై వస్తున్న నేటికీ టిడిపి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేకపోయారని ఎద్దేవా చేశారు. కొద్దిపాటి ఓట్ల తేడాతో గెలుపొందిన టిడిపి ప్రభుత్వం 18 నుండి 59 సంవత్సరాలలోపు మహిళలకు ఆడబిడ్డ నిధి ఇవ్వలేకపోయారని, సుమారు నాలుగు కోట్ల 12 లక్షల మంది ఓటర్లు ఉంటే అందులో రెండు కోట్ల 10 లక్షల మంది మహిళలు ఉన్నారని వారందరికీ వారి ఖాతాలలో జమ చేయాల్సి ఉందన్నారు. వాటిని పక్కనపెట్టి, మాట మార్చడం పరిపాటిగా మారిందని, తల్లికి వందనం ,వ్యవసాయ రైతు పెట్టుబడి సాయం, పొదుపు సంఘాలకు 0 వడ్డీలు, ఉచిత బస్సు వంటి ఏ పథకాలను చేయలేకపోయారని వాటిని వెంటనే అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి వెంట మాజీ మంత్రులు అంబటి రాంబాబు విడుదల రజిని, పేర్ని నాని, మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బొల్ల బ్రహ్మనాయుడు, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామ రెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలు తోపాటు వైసీపీ నాయకులు ఉన్నారు.

**అడుగడుగునా నీరాజనాలు**

పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో ఈనెల 17 జరిగిన రషీద్ హత్య సంఘటనలో భాగంగా కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చేందుకు వినుకొండకు బయలుదేరిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అడుగడుగున ప్రజలు నీరాజనాలు పట్టారు. తమ నాయకుడు చాలా రోజుల తర్వాత తమ ప్రాంతాలకు పోతు0డడంతో గుంటూరు జిల్లా, పల్నాడు జిల్లాలోని రోడ్ల కు ఇరువైపులా బారులు తీరిన జనానికి అభివాదం చేసుకుంటూ ముందుకు సాగిన జగన్ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసానిచ్చుకుంటూ ముందుకు సాగారు.

**పోలీసుల భారీ బందోబస్తు ...** రసీదు కుటుంబాన్ని పరామర్శించేందుకు పల్నాడు జిల్లాలోని వినుకొండకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వస్తుండడంతో ఐజి త్రిపాటి ఆదేశాల మేరకు ఎస్పి శ్రీనివాసరావు సారధ్యంలో వినుకొండ పట్టణంలోని అన్ని వీధులు పోలీసులతో కిక్కిరిసిపోయాయి. 144 సెక్షన్ అమలు తోపాటు పట్టణాన్ని పోలీసులు అదుపులోకి తీసుకోవడం, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నారు.

# యుద్ధ ప్రాతిపదికన పూడికతీత పనులు చేపట్టాలి నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాలు



**గుంటూరు సిటీ( మేజర్ న్యూస్):** నగరంలో పూడిక తీత జరగని ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన తీయించాలని, తీసిన పూడికను ఎప్పటికప్పుడు తరలించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ కెవిపి కాలనీ, పట్టాభిపురం, స్తంభాల గరువు, భాగ్య నగర్, తుఫాన్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి ఆయా ప్రాంతాల్లో పారిశుధ్యం, డ్రైన్లలో పూడికతీత పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే అన్ని ప్రాంతాల్లోని డ్రైన్లలో పూడికతీత పనులకు అవసరమైన టెండర్లు ప్రక్రియ పూర్తి అయిందని, ఎక్కువ ప్రాంతాల్లో పూడికతీత పనులు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. కాని కొన్ని ప్రాంతాల్లో పూడిక తీత పనుల్లో జాప్యం జరుగుతుందని, సదరు జాప్యం వలన వర్షాలకు డ్రైన్లు పొంగి ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. కనుక ఇంజినీరింగ్ అధికారులు తక్షణం పూడికతీత పనులు చేపట్టపాలన్నారు. భాగ్య నగర్ ప్రాంతంలో కచ్చా డ్రైన్ పూడిక తీయక పోవడం పై ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే పనులు చేపట్టాలన్నారు. అలాగే స్థానిక ప్రజల నుండి పారిశుద్యం పై అందిన ఫిర్యాదుల మేరకు ఇంటింటి చెత్త సేకరణ, మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ ద్వారా అంతర్గత డ్రైన్లను శుభ్రం చేయించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. పట్టాభిపురం మెయిన్ రోడ్ సెంట్రల్ డివైడర్ వెంబడి మట్టి ఉండడం గమనించి, ప్రతి రోజు శుభ్రం చేయాలని శానిటరీ సూపర్వైజర్ ని ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య పనుల పర్యవేక్షణ స్పెషల్ అధికారులు ప్రతి రోజు ఉదయం 5:30 గంటల నుండి తమకు కేటాయించిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, పారిశుద్యం పై ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అధికారి వైర్ లెస్ సెట్ వినియోగించాలన్నారు.

# డీజీపీని కలిసిన రావిపాటి సాయికృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో యువజన విద్యార్థి నేతలతో పాటు అమరావతి రైతులు, నల్లమడ రైతులతో పాటు ప్రజాసంఘాలు ,మీడియా అధినేతలు సోషల్ మీడియా కార్యకర్తల పైన గత వైకాపా ప్రభుత్వం పెట్టిన అక్రమకేసులను త్వరితగతిన విచారణ చేసి తొలగించాలని జిల్లా తెలుగు అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ శుక్రవారం కోరారు. ఓడిపోయాక మీడియా యాజమాన్యాల పైన బెదిరింపులకు పాలపడుతున్న వైకాపా ముఖ్యనాయకులకు అడ్డుకట్ట వెయ్యాలని ఎపి డిజిపి ద్వారకా తిరుమల రావు గారిని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కోరారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన సి హెచ్ ద్వారకా తిరుమల రావు గారిని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మంగళగిరి లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని డిజిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ గడచిన అయిదు సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ తెలుగుదేశం - జనసేన కార్యకర్తలతో పాటు యువత విద్యార్థులు నిరుద్యోగులు , అమరావతి రైతులతో పాటు నల్లమడ రైతాంగం ,వివిధ ప్రజాసంఘాల



నాయకులపైనా సామజిక మాధ్య మాలలో పోస్టులు పెట్టారంటూ ఎపి సిఐడి తో ఎన్నో అక్రమ కేసులు వేధింపులకు పాల్పడ్డారని తెలిపారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువనేత మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ హెూమ్ మంత్రి వంగలపూడి అనిత పర్యవేక్షణలో రాష్ట్రంలో టిడిపి జనసేన కార్యకర్తలతో పాటు యువజన విద్యార్థి నిరుద్యోగులు అమరావతి రైతులు, నల్లమడ రైతులతో పాటు ప్రజాసంఘాలు మీడియా ప్రతినిధుల సోషల్ మీడియా కార్యకర్తల పైన పెట్టిన అక్రమ కేసులను త్వరిత గతిన తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎందరో యువత విద్యార్థులు ఉన్నత చదువులకి విదేశాలకు వెళ్లకుండా కేసులు అడ్డంకిగా మారటంతో పాటు వారి భవిష్యత్ అయోమయానికి గురి అవుతున్నారని తెలియజేసారు. ఇందుకు డిజిపి ద్వారకా తిరుమల రావు గారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ప్రభుత్వంతో చర్చించి అక్రమ కేసులు తొలగింపు దిశగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు.

# ఫేక్ ప్రచారానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్

(మొదటిపేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఉందనే విధంగా జగన్ కుట్రలు చేస్తున్నారని, అలాంటి ఆటలు చంద్రబాబు వద్ద సాగవన్న విషయం జగన్ తెలుసుకోవాలన్నారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో పెంచి పోషించిన గంజాయి, దిగుమతి చేసిన డ్రగ్స్తో రాష్ట్రంలో విచ్చలవిడిగా నేరాలు జరుగుతున్నాయని, నేరాలకు వైసీపీనే పునాది వేసిందన్నారు. రాష్ట్రంలో ఏ మూలన ఏ నేరం జరిగినా దాన్ని టీడీపీకి అంటగట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు జగన్ బృందం, నీలి మీడియా ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. హతుడు, హంతకుడు తన పార్టీ శ్రేణులే అయినా... టీడీపీపై బురదజల్లేందుకు పనిగట్టుకుని జగన్ వినుకొండలో వాలిపోయి శవరాజకీయాలకు కేరాఫ్ అడ్రస్గా మారారని దుయ్య బట్టారు. హత్యా రాజకీయాలకు పేటెంట్ వైసీపీదేనని, ఐదేళ్ల జగన్ పరిపాలనలో 1,588 హత్యలు జరిగాయని, అందులో బీసీలు 300, ఎస్సీ, ఎస్టీలు 188, మైనారిటీలు 11, మహిళలు 991, టీడీపీ కార్యకర్తలు 79, ఎన్నికల కోడ్ సమయంలో 13, ఎన్నికల అనంతరం ఆరుగురిపై హత్యలు జరిగాయని తెలిపారు. జగన్ అంటే ఫేక్కు బ్రాండ్ అంబాసిడర్ అని తన పార్టీ పుట్టుక నుంచి ప్రస్తానం వరకు..అక్కడ నుంచి నేటి పతనం వరకు ఆయన ఫేక్ పాలిటిక్స్ నే నమ్ముకున్నాడని అన్నారు. జగన్ మాట, నడక, నవ్వు, నమస్కారం కూడా ఫేక్ అని ఆయనను గమనించి వాళ్లు ఎవరైనా ఈ విషయం చెప్పగలరన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ముస్లింలకు అండగా నిలిచిందని, మైనారిటీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రోత్సాహాన్నిచ్చిన టీడీపీపై వైసీపీ నాయకులు విమర్శలు గుప్పించడం దొంగే దొంగ దొంగ అని అరిచిన చందగా ఉందన్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్ల బ్రహ్మనాయుడు తన స్వార్థ రాజకీయాలకు మైనారిటీ యువకుడి ప్రాణాలు ఫణంగా పెట్టిన తీరు క్షమించరానిదని, ఈ హత్య వెనుక ఉన్న ఎవర్ని వదిలిపెట్టేది లేదని ఖచ్చితంగా శిక్షించి తీరుతామని మోహనకృష్ణ స్పష్టం చేశారు.

## భారీ వర్షాలు, వరదల పట అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ పేషంట్లను దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులను, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అవసరమైనన్ని రేషన్ సరుకులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రక్షిత మంచినీటి పథకాలకు ఎలాంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, స్టోరేజ్ ట్యాంకులు, చెరువులు నింపుకొని నీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. బలహీనంగా ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తుకు అంతరాయం లేకుండా పడిపోయిన స్తంభాలను పునరుద్ధరణ చేసే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్లపై పడిపోయిన చెట్లను వెంటనే తొలగించే విధంగా అవసరమైన రంపాలు, ఇతర సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బలహీనంగా ఉన్న కాలువలు, చెరువు కట్టలను నిరంతర పర్యవేక్షణ చేసి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## మొండిగేటు రైల్వే అండర్ డ్రైన్ కాలువ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి: ఎమ్మెల్యే నసీర్

(మొదటిపేజీ తరువాయి)

గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 70% ఏరియా డ్రైనేజీ మొత్తం ఈ మొండి గేటు రైల్వే అండర్ బ్రిడ్జి నుండి పారుదల అవుతుందని, ఈ బ్రిడ్జి వెడల్పు లేకపోవడం వలన మురికి నీరు వెనకకు తన్నుతున్నందు వల్ల ఈ బ్రిడ్జిని వెడల్పు చేసి నూతనంగా నిర్మించవలసిన అవసరం ఉందని దీనికి అవసరమైన 9 కోట్ల రూపాయలను సగం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ , మిగిలిన సగం రైల్వే వారు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే నసీర్ కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిఆర్ఎమ్ ప్రతిపాదనలు రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్, సికింద్రాబాద్ కి పంపి నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గంజాయి పట్టివేత ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్ వద్ద అక్రమంగా తరలిస్తున్న మూడున్నర కిలోల గంజాయిని పట్టణ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల అదుపులో ముగ్గురు యువకులు ఉన్నారు. అరెస్టయిన వారిలో మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన మాకిన అమర్నాథ్, కామినేని సాయికృష్ణ, చింతల హరీష్ లు వున్నారు.

## రాష్ట్ర తెదేపా కార్యదర్శి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలకు శుక్రవారం పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నజీర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి, గుంటూరు అర్బన్ టిడిపి అధ్యక్షులు డేగల ప్రభాకర్, గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శవ రాజకీయాలు వైసిపికి వెన్నతో పెట్టిన విద్య: కొమ్మలపాటి శ్రీధర్



**పెద్దకూరపాడు, మేజర్ న్యూస్ :** శవ రాజకీయాలు చేయటం జగన్ నైజమని ఆ పార్టీ వారికి వెన్నతో పెట్టిన విద్య అని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పత్రికా ముఖంగా ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో రాజకీయ రాక్షసత్వానికి అడ్రస్ వైసీపీ నే అని ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయ నమాట్లాడుతూ హత్యలు, దాడులు చెయ్యడం వైసిపి నేతలకు పేటెంట్ హక్కుగా భావిస్తారన్నారు. ఐదేళ్ల మీ పాలనలో వందలాదిమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను బలి తీసుకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ముందుగా,చంద్రయ్య ,జల్ల యాదవ్ కుటుంబాలకు సమాధానం చెప్పి పల్నాడు గడ్డపైకి వస్తే బాగుండేదన్నారు.శవ రాజకీయాలు చేయటం వైసిపికి వెన్నతో పెట్టిన విద్యగా అభివర్ణించారు. ఇప్పుడు కూడా అదే పందానుకొనసాగిస్తామంటే చూస్తూ ఊరుకోం మనీ హెచ్చరించారు. దెయ్యాల వేదాలు వల్లించినట్టు జగన్ మాటలుఉన్నాయన్నారు.వైసిపి నేతల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.వైసిపి నేతలు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని, పద్ధతులు మార్చుకోవాలని కొమ్మలపాటి శ్రీధర్ సలహా ఇచ్చారు.

## ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో గల శ్రీబాలాజీ ఐటిఐ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఐటిఐలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటన ద్వారా కళాశాల వారు తెలియజేశారు.జూలై 29 న జరగబోయే రెండవ విడత కౌన్సెలింగ్ కు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలియజేశారు.కావున ఆసక్తి గల అభ్యర్థులు జూలై 24వ తేదీ మధ్యాహ్నం12 గంటలలోపు10వ తరగతి మార్కుల లిస్ట్,ఆధార్ కార్డు జిరాక్స్,పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఐటిఐ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఐటిఐ రెండేళ్ల కోర్సు పూర్తి చేసిన వారు అదనంగా రెండు సబ్జెక్టులు రాసినట్లయితే ఎన్ ఐ ఓ ఎస్ న్యూ ఢిల్లీ ద్వారా ఇంటర్మీడియట్ కు సమాన అర్హత గల సర్టిఫికెట్ పొందవచ్చునని,బ్రిడ్జి కోర్సు ఎంట్రన్స్ పరీక్ష ద్వారా పాలిటెక్నిక్ డిప్లొమా రెండవ సంవత్సరంలో చేరవచ్చునని తెలిపారు.ఐటిఐ రెండు సంవత్సరాలు పూర్తి చేసిన వారికి ఇగ్నో ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.



# జగన్ శవరాజకీయాలు సిగ్గుచేటు

## ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మేజర్ న్యూస్ :** వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన హత్యకు రాజకీయరంగు పులిమి శవ రాజకీయాలు చేయటం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి తగదని ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు.స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయినప్పటి నుండి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో ఏమి జరిగిందని రాష్ట్రపతి పాలన పెట్టాలంటూ జగన్ రెడ్డి మాట్లాడుతున్నాడో అర్థం కావటం లేదన్నారు.వైసిపి పాలనలో గాడి తప్పిన శాంతి భద్రతలను టిడిపి ప్రభుత్వం కాపాడుతుందన్నారు.23 మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హెూదాపై, పోలవరం ప్రాజెక్టుపై, అమరావతి రాజధానిపై, ఢిల్లీలో మాట్లాడని జగన్ రెడ్డి నేడు ఢిల్లీలో దీక్షలు చేస్తానని చెప్పడం తన అమాయకత్వానికి నిదర్శనం అన్నారు.హంతకుడు జిలాని,మృతుడు రషీద్ ఇద్దరు గతంలో మీ పార్టీకి చెందిన వారేనని,వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు పిఎస్ ఖాన్ అనుచరులే నన్నారు.వారి మధ్య జరిగిన వ్యక్తిగత ద్వేషాలు ఘర్షణల నేపథ్యంలో విడిపోవటం పిఎస్ ఖాన్ రషీదుకు మద్దతు ఇవ్వటం,అప్పటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వార్థం కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడి జిలాని కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడం వలన ఇంతటి దారుణం జరిగిందన్నారు.రషీద్ హత్య ముమ్మాటికి పిఎస్ ఖాన్,బ్రహ్మనాయుడు పాపాలేనన్నారు.రెండేళ్ల క్రితం జిలాని ఇంటిపై రషీద్ వర్గీయులు దాడి చేసి కుటుంబ సభ్యులను గాయపరిచి,బుల్లెట్ మోటార్ సైకిల్ ని దగ్ధం చేస్తే పోలీసులు కేసు కట్టకుండా బొల్లా బ్రహ్మనాయుడు అడ్డుకోవడం, తదుపరి జిలానిపై ఉల్టా కొన్ని కేసులు బనాయించడం వలన ఇలా జరిగిందని ఇందుకు గత మీ ప్రభుత్వంనే ప్రధాన కారణమని అన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా మాజీ సీఎం హెూదాలో జగన్మోహన్ రెడ్డి టిడిపి పై బురద చల్లడం దుర్మార్గమన్నారు.రషీద్ హత్యకు కారకులు బ్రహ్మనాయుడు,ఖాన్ అని ఇందుకు బాధ్యత వహిస్తూ జగన్మోహన్ రెడ్డి వినుకొండ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.వైసిపి పాలనలో జల్లయ్య,చంద్రయ్య, నరసరావుపేటలో ఇబ్రహీం ఇలా ఎంతోమంది వైసిపి గుండాల చేతిలో హత్యకు గురైతే జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవడం సిగ్గుచేటు అన్నారు.మీ వైసీపీ పాలనలో దుర్మార్గాలను ప్రోత్సహించడం వలన ఇలాంటి చర్యలు జరిగాయని అన్నారు. వినుకొండలో హత్య జరిగిన వెంటనే నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందని, నిందితుడు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తకా వ్యవహరించిన ఎస్పీ రవిశంకర్ రెడ్డికి వత్తాస్ పలకటం జగన్ రెడ్డి నీతిమాలిన చర్యకు నిదర్శనం అన్నారు.ఐదేళ్ల పాలనలో అనేక హత్యలు,అమాయకులపై దౌర్జన్యాలు దుర్మార్గాలు దళితులపై దాడులు జరిగితే స్పందించని జగన్మోహన్ రెడ్డి ఇద్దరు వ్యక్తిగత కక్షలో చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శిం చేందుకు వచ్చి శవ రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అసత్యాలు మాట్లాడటం బాధాకరమన్నారు. వినుకొండలో రౌడీ షీటర్ పిఎస్ ఖాన్ దగ్గర పని చేసిన ఇద్దరు రౌడీషీటర్లే రషీద్, జిలానీలు అని అన్నారు.వారి వ్యక్తిగత కక్షల నేపథ్యంలో జరిగిన హత్యకు రాజకీయాలకు పులమటం దుర్మార్గమన్నారు.సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.





# చిలకలూరిపేటలో జగన్‌కు ఘన స్వాగతం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వినుకొండ వెళుతున్న సందర్భంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో మనస్వాగతం లభించింది. ఒకవైపు వర్షం కురుస్తున్నా దారులకు ఇరువైపులా నిలబడి ఆత్మీయ స్వాగతం పలికారు. చిలకలూరిపేట పట్టణంలోని ఎన్‌ఆర్ టీ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోసం రాకకోసం వర్షంలో సైతం ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అభిమానులు వేచి చూశారు. వైఎస్ జగన్ కాన్వాయ్ ఎన్‌ఆర్‌టీ సెంటర్ కు చేరుకునే సరికి ఒక్కసారిగా జై జగన్ అనే నినాదాల హెూరు నడుమ ఘనస్వాగతం పలికారు. జనసమూహానికి జగన్ కారులో ఒకవైపు నిలుచుని ప్రజలకు అభివాదం చేశారు. మాజీ ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ స్వాగతం పలికారు. ఒక్కసారిగా జనం కాన్వాయ్ ను చుట్టుముట్టిన నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ స్తంబిం చింది. కారులో నిలబడి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుగా సాగారు. పట్టణంలోని బ్యాంక్ కాలనీ వద్ద ఉన్న పార్టీ కార్యాలయం వద్ద గుంటూరు నగరమేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు మాజీ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అక్కడ నుంచి బయలుదేరిన కాన్వాయ్ను పట్టణంలోని పోలిరెడ్డిపాలెం వద్ద భారీగా చేరిన మహిళలు ఘనస్వాగతం పలికి ఆత్మీయత చాటుకున్నారు.

# పత్తి పొలాల్లో నిలిచిపోయిన వర్షపు నీరు

**పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతుల ఆందోళన**

**పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అధికారుల సూచన**

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు పత్తి సాగు అధికంగా చేపట్టారని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్షపునీరు పంట పొలాల్లో నిలబడి పైరు ఉడకెత్తే ప్రమాదం ఉందని రైతులు తెలిపారు. మరో రెండు రోజులు తుఫాను కారణంగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు.కొందరు రైతులు వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు గట్టులకు గండి కొట్టి వర్షం నీరును బయటకు పంపిస్తున్నారు. ఇంకను వర్షం ఎక్కువ రోజులు కురిస్తే పంట నష్టం కలుగు తుందని రైతులు వాపోతున్నారు.



# కన్నుల పండుగగా స్వామివారి కల్యాణం





**వినుకొండ, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి తిరుణాల మహోత్సవ మూడోరోజు కార్యక్రమాల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థాన వేదపండితులచే శ్రీ లక్ష్మీనరసింహస్వామి శాంతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని పదకొండు మంది దంపతులు పీటలపై కూర్చొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు.ఆలయ కార్యనిర్వాహక నిత్యన్నదాన సేవకులు జాజులు మాల్యాద్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన సేవకులు అన్నదాన కమిటీ వారి సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జీవి ఆంజనేయులు స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ నిత్యాన్నదానం జరుగుతున్న లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో అద్భుతమైన కార్యక్రమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాసరావు దంపతులు,జయవరపు రమేష్,బొంతల అశోక్ కుమార్,మేడ సాయిబాబా, ఎక్స్ ఏజిపి రామ్ కోటేశ్వరరావు,సైదారావు, జ్ఞానేశ్వర్,తదితర మహాళాభక్త బృందం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆపద సమయంలో స్పందించిన మానవ సేవ సమితి

**వినుకొండ, మేజర్ న్యూస్ :** రక్తదానం చేసి ప్రాణదాత అయిన మానవ సేవా సమితి సభ్యులు ఇందూరి లక్ష్మయ్యని మానవ సేవా సమితి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు పీవీ సురేష్ బాబు శుక్రవారం అభినందించాడు.ఈ సందర్భంగా పివి సురేష్ బాబు మాట్లాడుతూ లక్ష్మయ్య సమాజ హిత కార్యక్రమాలు ప్రజాహిత కార్యక్రమాలు చేయడంలో ముందుంటాడని అన్నారు.అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు మానవత్వం చాటుకుంటున్న మానవ సేవా సమితి సభ్యులకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం మానవ సేవా సమితి సభ్యులు షేక్ జానీ,జాబీర్,శేఖర్,సాయి, భాష,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**క్రోసూరు, మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేసిన వారి కూలి బకాయిలను వెంటనే ఇవ్వాలని కోరుతూ శుక్రవారం రైతు , కౌలు రైతు %ు% వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా సమస్యలపై మండలంలోని క్రోసూరు 88 తాళ్లూరు దొడ్లేరు సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి మెమోరాండాలు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా జి.రవిబాబు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద గత సంవత్సరం 2023-24 ఆర్థిక సంవత్సరంలో పనిచేసిన ఉపాధి కూలీలకు 4 నుండి 5 వారాల వరకు రావాల్సిన ఉపాధి కూలీలకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని కోరారు. వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సహాయం 20వేల రూపాయలు వెంటనే అందించాలని, భూయజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులను గుర్తించి, భూమిలేని కౌలు రైతులకు కూడా పెట్టుబడి సహాయం అందించాలని అన్నారు. గత సంవత్సరం సాగర్ కాలువ రాకపోవడం వలన కాలువ చివర భూములు కావడంతో పంట దిగుబడులు రాక నష్టపోవడం జరిగిందని, మా మండలంలో కొన్ని ప్రాంతాల్లో కూడా లిఫ్ట్ లు ద్వారా పంటలు సాగవుతున్న నేపథ్యంలో గ్రామ గ్రామానికి పంట దిగుబడులలో వ్యత్యాసం వుందని, కాబట్టి గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని పంట నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు, రైతు సంఘం మండల అధ్యక్షుడు అత్తోట వెంకట అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్లు, రైతు కౌలు రైతువ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కె తాతారావు, వల్లంశెట్టి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ నాగేశ్వర రావు, షేక్ ముస్తఫా, చిలుకయేసయ్య,మరియమ్మ, మరి రామకృష్ణారెడ్డి, షేక్ రఫ్, దగ్గు చిన్న గోపి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కుండపోత వర్షం



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** క్రోసూరు మండలంలోని అన్నీ గ్రామాలలో గురు వారం రాత్రి నుండి శుక్రవారం సాయంత్రం వరకు ఏకాదాటిగా కుండపోత వర్షం కురిసింది. పలు గ్రామాలలోని అంత్రగత రహదారులు మురుగు నిల్వలతో తాటకాలను తలపిస్తున్నాయి. ఇప్పటికే లోతట్టు ప్రాంతాలలోని పత్తి పొలాలు నీట మునిగాయి. మొక్కలు ఊరకేక్కుతాయని రైతులు భయాందోళన చెందుతున్నారు. పొలంలోని గట్లు తెంపుకుని వర్షపు నీటిని బయటకు వెల్లబెడుతున్నారు. ఏకధాటిగా కురిసిన వర్షం తో వ్యవసాయ కూలీలు ఇంటి పట్టునే ఉండిపోయారు

## పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

**మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ శర్మ**



**రెంటచింతల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రెంటచింతల మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ శర్మ శుక్రవారం స్థానిక మండల పరిషత్ పాఠశాలను సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో చిన్నారుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనాన్ని తిని రుచిచూశారు. ఆంజనేయ స్వామి మాన్యం కాలనిలోని అంగన్వాడీ-4 కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం పిహెచ్సి కేంద్రంలో రికార్డులు పరిశీలించారు. గత కొద్ది రోజులుగా అతిసారా ప్రబలుతున్న దృష్ట్యా నివారణకోసం తీసుకుంటున్న చర్యలు, జ్వరాలు సోకితే కావాల్సిన మందులు తగినన్ని నిల్వలు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఎంపీడీఓ శంకరరావు, ఎంఈఓ-2 శివనాగేశ్వరరావు వివిధ శాఖల అధికారులున్నారు.

## ప్రజాస్వామ్యం,చట్టాలు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు : సాతులూరు కుమార్



**మాచర్ల, మేజర్ న్యూస్ :** గత ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి సొంత రాజ్యాంగమైన రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి ఈరోజు ఏపీలో చట్టాలు, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్ ఎద్దేవా చేశారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో దాడులు దౌర్జన్యాలు చేసిన విషయం, ముఖ్యంగా దళితుడు అయిన డాక్టర్ సుధాకర్, దుగ్గిరాల కరుణాకర్, రాజమండ్రిలో దళిత యువకుడునీ శిరోముండనం చేసినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా, కనీసం వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు, ప్రజల రక్షణ కొరకు ఒక్కసారైనా మీటింగ్ పెట్టిన దాఖలాలు లేవు. అలాంటి నీవు ప్రజాస్వామ్యం చట్టాలు గురించి మాట్లాడటం చాలా సిగ్గుచేటు అని మండిపడ్డారు. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేస్తే,చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని నిర్మిస్తున్నారని వైసీపీ నాయకులు, కార్యకర్తలు వారికి వారే గొడవలు పెట్టుకుని రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటం లేదని టిడిపి ప్రభుత్వంపై అబండాలు వేయటం సిగ్గుసేటు అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో నడుస్తున్న తెదేపా ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని,చట్టాలను ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో ప్రథమ స్థానం , అందరి ముఖ్యమంత్రులలో చంద్రబాబు నాయుడు ప్రథమ స్థానంలో ఉండటం ప్రపంచ దేశాలలో ఉన్న ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు.

## రత్నకుమార్ మృతికి మండల తెదేపా నాయకుల సంతాపం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని కాశిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ ఎస్సి నాయకుడు నీలం రత్నకుమార్ అకాల మృతి చెందగా పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాంగోపాల్ రావు గల్లా బాబురావు భాష్యం ఆంజనేయులు షేక్ అజిమల్ల పరుచూరి పూర్ణచంద్రరావు మండల ఎస్సీ సెల్ నాయకుడు జంగాల ప్రసాదు మరియు కాశిపాడు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవికి ఆషాడం సారె సమర్పణ



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని 75త్యాళ్లూరు గ్రామంలో శుక్రవారం అన్నపూర్ణాదేవికి ఆషాఢం సారే సమర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు అధికసంఖ్యలో గ్రామంలో వినాయక దేవాలయం నుండి పురవీధులలో శోభాయాత్రతో బయలుదేరి శ్రీ అన్నపూర్ణాదేవి ఆలయానికి చేరుకున్నారు. పలు రకాల పూలు, పండ్లు, పసుపు కుంకుమలు, నైవేద్యాలు, చీరలు అమ్మవారికి సమర్పించారు. ఆలయ పూజారులు నుదురుపాటి హనుమంతరావు శర్మ, హరినాధశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లలితా సహస్ర నామాలతో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మహిళలు తెచ్చిన మహాప్రసాదాలు నివేదించి, మహా మంగళహారతి సమర్పించారు. విచ్చేసిన భక్తులకు ఆలయకమిటి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




**వినుకొండ, మేజర్ న్యూస్ :** బ్యాంకుల జాతీయ కరణ దినోత్సవం సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు రవిచంద్ర రెడ్డి అధ్యక్షతన శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. రైల్వే స్టేషన్ వద్ద గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ కమిటీ వారిచే సోషల్ ఐడెంటిఫికేషన్ ప్రోగ్రాంలో భాగంగా గురుకుల పాఠశాల నందు పదో తరగతి చదువుతున్న బాలికలకు సిబిఎస్ గైడ్స్ సిలబస్సి,స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ స్టేట్ కమిటీ, ఆంధ్ర ప్రదేశ్ కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్,సి బి ఈ యు ఏపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ కామ్రేడ్స్ నాగరాజు, యాకోబు, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, వీర వసంతారాయ్, యూనియన్ సభ్యులు కామ్రేడ్ చంద్రశేఖర్, సాయి, సుబ్రహ్మణ్యం, హరీష్, వెంకటేష్, మిర్యాలపల్లి అచ్చయ్య, ఎస్.రాజేంద్రప్రసాద్, బి.రవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో రోడ్లన్నీ బురదమయం





▸ సీసీ రోడ్లు నిర్మించండి

▸ ఎమ్మెల్యేకు 17వ వార్డు ప్రజల విన్నపం

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** అసలే మట్టి రోడ్లు.. ఆపై వర్షాకాలం, బురదమయమైన రోడ్లపై వాహనాలతో వెళ్లలేక, నడక సాగించలేక పట్టణంలోని 17వ వార్డు కుమ్మరిపాలెం శివారు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఈ కాలనీలో రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా మారాయి. 2011లో వేసిన ఈ వెంచర్లో సరైనటువంటి అభివృద్ధి పనులు చేయకపోవడంతో వర్షాకాలం నీరంతా రోడ్లపై చేరి రాకపోకలకు విఘాతంగా మారాయి. పేద మధ్యతరగతి ప్రజలు అద్దెలు కట్టలేక సెంటూ, రెండు సెంట్లు స్థలాలు కొనుక్కుని సుమారు 30 కుటుంబాలకు చెందిన సామాన్య కుటుంబాలకు చెందిన వారు ఇళ్లు కట్టుకుని గత కొన్నేళ్లుగా నివసిస్తున్నారు. రోడ్లు, సైడు కాలువలు లేక అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు ఈ ప్రాంతంలో గుంపులు గుంపులుగా కుక్కలు సంచ. రాత్రి వేళల్లో పాములు కూడా తిరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇక్కడ ప్రధాన సమస్యలైన సీసీ రోడ్లు, సైడు కాలువలు నిర్మాణం, అలాగే కుక్కల బెడదా లేకుండా స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ, మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని శివారు కాలనీలో సంవత్సరాల తరబడి ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## పిచ్చికంప పెరిగి, విష పురుగులు వస్తున్నాయి

### ఎమ్మెల్యే ప్రత్తిపాటి దృష్టికి సమస్య.. వెంటనే స్పందించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మద్దినగర్ 14వ వార్డు పరిధిలోని 4,5,6లైనులు, వడ్డెర కాలనీకి మధ్యలో కంప చెట్లు పెరిగి చిట్టడివిని తలపిస్తూ న్నాయని, అందులో నుండి పెద్ద పెద్ద పాములు తేళ్ళు ఇండ్లలోనికి వస్తున్నాయని మాజీమునిసిపల్ ఉప ప్రతిపక్ష నాయుడు అబ్దుల్ రౌఫ్ ఆరోపించారు. వార్డు సభ్యులు, టీడీపీ నాయకులతో కలసి వార్డును పరిశీలించిన ఆయన మాట్లాడుతూ చుట్టూ పెరిగిన కంపవల్ల వస్తున్న విషపురుగుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెల్లడించారు. దీంతో పసిపిల్లలున్నందున ఈ విషపురుగుల వలన ఎప్పుడు ఏమి జరుగునోనని ప్రజలు భయభ్రాంతులకు గురౌచున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో వార్డు ప్రజలు గత మంత్రివర్యులకు, ఛైర్పర్సన్‌కి ఎన్నిసార్లు విన్నవించిన ప్రయోజనము లేకపోయిందన్నారు. దీంతో ఇదే విషయాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఆయన వెంటనే స్పందించి చిన్న పిల్లలకు గానీ, పెద్దవారికి గానీ ఈ విషపురుగుల వలన ఎటువంటి నష్టము జరగకూడదని మున్సిపల్ కమీషనరును కలవాలని సూచించారని వివరించారు. దీంతో తాము సమస్యలను కమిషనర్ సీహెచ్ గోవిందరావును కలిసి వినతిఫత్రము అందించినట్లు వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ బాజి, సెక్రటరి బారి, క్లస్టర్ బ్రీడింగ్ కరిముల్లా తదితరులు ఉన్నారు.


## డెంగీ వ్యాధిని నివారిద్దాం



**నూజెండ్, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత, నిల్వ నీరు లేకుండా ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించి సమాజ భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని నివారిద్దామని ఎంపీడీఓ టి.వీరభద్రచారి అన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో శుక్రవారం డెంగ్యూ మాసోత్సవం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నీరు నిలువ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెందుతాయన్నారు. సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూను నివారిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రవికుమార్ స్వచ్ఛభారత్ మండల రీసోర్చ్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీమా పరిహారాన్ని రైతుల ఖాతాలో జమ చేయాలి

### రైతు సంఘ నాయకులు దర్శి శేషారావు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** భీమా పరిహారాన్ని రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయాలని రైతు సంఘ నాయకులు దర్శి శేషారావు పేర్కొన్నారు. పెదకూరపాడు 2023 లో రబీ లో మిచౌంగ్ తుఫాను వల్ల పంటలు దెబ్బతిన్నాయని రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు పెదకూరపాడు పంచాయతీ కార్యదర్శి సుధారాణి సర్పంచ్ రాజు ద్వారా ముఖ్యమంత్రి కి అందించాలని కోరారు. శుక్రవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఖరీఫ్ లో కరువు పరిస్థితులు ఉన్నా యన్నారు. కావున ప్రభుత్వ వెంటనే స్పందించి పంటల బీమా పరిహారాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. వ్యవసాయ విద్యుత్తు మోటర్లకు మీటర్లు బిగించరాదన్నారు. జీవో నెంబర్ 22ను రద్దు చేసి ఉచిత విద్యుత్ను కొనసాగించాలన్నారు. భూ యజమాని సంతకం లేకుండా సాగు చేసే కౌలు దారులు అందరికీ కౌలు కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి కౌలు కార్డులు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథక పెండింగ్ బిల్లులు ఇవ్వడం ,200 రోజులకు పని దినాలు పెంచాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయల పెట్టుబడి సహాయాన్ని వెంటనే అందించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు, బంకా దాసు, బుజ్జి, గంగయ్య, అంద్ర శ్రీను, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లీ ఫేక్ బతుకు జగన్ రెడ్డి

- వ్యక్తిగత గొడవలతో జరిగిన హత్యకు రాజకీయ రంగు సిగ్గు చేటు
- నిజంగా ప్రేముంటే ఇబ్రహీం, జల్లయ్య, చంద్రయ్య హత్యలు జరిగినప్పుడు ఎందుకు రాలేదు
- సిగ్గుంటే కోడికత్తి, వివేకా మర్డర్ గురించి చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సవాల్




పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

వ్యక్తిగత కక్షలతో జరిగిన గొడవలకు రాజకీయ రంగు పులిమి వీరంగం చేస్తున్న జగన్ రెడ్డికి ఐదేళ్ల పాలనలో జరిగిన హత్యల పై చర్చకు సిద్ధమా అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సవాల్ చేశారు. ఎన్నికలకు ముందు కొడికత్తి, వివేకా హత్యల గురించి నానా యాగీ చేశాడు. చంద్రబాబు, లోకేష్ పై నెట్టాలన్నారు. సొంత బాబాయిని చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ టీడీపీ పై తప్పుడు ప్రచారం చేసాడని మండిపడ్డారు. ఇప్పుడు వినుకొండలో జరిగిన హత్యను కూడా టీడీపీ పై నెట్టడానికి జగన్ సిగ్గుపడాలి అన్నారు. వైసీపీ హయాంలో హతుడు రషీద్, నిందితుడు జిలానీ మధ్య జరిగిన గొడవల పై నాడే చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ హత్య జరిగేది కాదు అన్నారు.నాడు జగన్ రౌడీలను ప్రోత్సహించి హత్యలు చేయించి ఇప్పుడు నీతులు చెబుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.జగన్ రెడ్డి బతుకు మొత్తం అబద్ధాలు,తప్పుడు ప్రచారాలు మాత్రమేనని అన్నారు.2019 ఎన్నికలు ముందు సానుభూతి కోసం బాబాయిని చంపి డ్రామాలాడారు, 2024 ఎన్నికలు ముందు ఒక అమ్మాయి శవంతో రాజకీయం చేయబోయారు, ఇప్పుడు ఓటమిని ఓర్వలేక నిందలు,ఫేక్ ప్రచారాలకు దిగుతున్నారు అన్నారు. ఇలాంటి సిగ్గులేని రాజకీయాల్ని ప్రజలు సహించబోరని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో వందలాది మందిని వైసిపి మురా హత్యలు చేస్తే ఎప్పుడూ బయటకు రాని జగన్ ఇప్పుడు శవ రాజకీయాల కోసం మాత్రమే బయటకు వచ్చారన్నారు. ఇలాంటి ఫేక్ రాజకీయం,ఫేక్ బతుకు అవసరమా జగన్ రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ప్రశ్నించారు.

# ప్రతి క్షణం ప్రజా హితంగా అరవింద బాబు అడుగులు

**నియోజకవర్గంలో సమస్యల పై ప్రత్యేక కార్యాచరణ**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని కలిసి తోడ్పాటు గురించి చర్చించిన ఎమ్మెల్యే అరవింద బాబు**



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా వడివడిగా అడుగులు వేస్తున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అవకాశాల న్నింటినీ ప్రజల కోసమే వాడుతున్నారు. తాజాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని కలవగా నియోజక వర్గ అభివృద్ధి గురించి ప్రత్యేకంగా చర్చించారు. నరసరావు పేటలో నెలకొన్న అశాంతి, రాజకీయ ఘర్షణల గురించి వివరించారు.మరోవైపు సాగునీటి కాలువలన్నీ అధ్వాన్నంగా ఉండటంతో రైతులు అవస్థలు పడుతున్నారని, తూడు తొలగింపు చర్యలు వేగవంతం చేయాలన్నారు. అభివృద్ధి పనుల కేటాయింపులో కూడా నరసరావుపేటకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. గతంలో అధికారంలో ఉన్న వ్యక్తులు నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోలేదని తెలిపారు. అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చే మన పాలనలో ఐనా నరసరావుపేటను బాగుచేసుకునే అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు.

# మత సామరస్యమే మన అభిమతం

**గురుపౌర్ణమి వేడుకల్లో ఎంపీ లావు, ఎమ్మెల్యే చదలవాడ**



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గురువుని గౌరవించడం మన సంస్కృతిలో భాగమని నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు అన్నారు.గురు పూర్ణిమ సందర్భంగా నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్ లోని సాయి బాబా దేవస్థానంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో కలిసి ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.సర్వమత సామరస్యం సాయిబాబా మార్గం అన్నారు.ఆ మేరకు మనం అంతా నడుచుకోవడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించేందుకు మన వంతు పాత్ర పోషించాలన్నారు.

# డయేరియా, విషజ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: డయేరియా, విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని విశ్రాంత ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఆర్ వి సుబ్రమణ్యం, డాక్టర్ గ్రంధి రామారావు లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో డయేరియా, విషజ్వరాలు సోకకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు డయేరియా విష జ్వరాలు ప్రబలకుండా ఒకరోజు ముందుగానే మనం తాగే నీటిని వేడి చేసుకుని చల్లార్చి తాగాలని సూచించారు. ఇలా చల్లార్చిన నీటిలో స్పటికను వేసినట్లయితే ఆ నీటిలో ఉన్న కల్మషం తొలగిపోతుందన్నారు. దోమతెర వాడుకోవడం ద్వారా దోమల నుంచి రక్షించుకోవచ్చన్నారు. డెంగ్యూ దోమ పగటిపూట మోకాలు కింద నుంచి ఉన్న భాగం మాత్రమే కుట్టే అవకాశం ఉందని, ప్రజలు పూర్తిగా దుస్తులు ధరించి నట్లు అయితే దోమల నుంచి రక్షించబడతారని వెల్లడించారు. నిక్కర్లు వేసుకున్నట్లయితే దోమకాటు అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. టీ స్టాల్స్‌లో గాని బయట గాని మినరల్ వాటర్ పేరిట అందించే నీళ్లు అవి మినరల్ వాటర్ కాకపోవచ్చుని, వాటి వల్ల కూడా రోగాలు వచ్చే అవకాశం ఉంటుందని వెల్లడించారు. టి బయట నీళ్లు తాగేటప్పుడు బ్రాండెడ్ కంపెనీ వాటర్ తాగడం గాని. వాటిని పరీక్షించి నీరు తీసుకోవడం గాని చేస్తే మంచిదన్నారు. జ్వరం, ఇతర లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలన్నారు.

## దాడి బాధితులను పరామర్శించిన కావటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: వైసీపీ నాయకులపై టీడీపీ నాయకులు దాడికి పాల్పడిన సంఘటన నాదెండ్ల అప్పాపురంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. అప్పాపురం గ్రామంలోని వైసీపీ నాయకులు షేక్ మహమ్మద్ రఫీ, పఠాన్ జిలానిఖాన్‌లపై టీడీపీ వర్గీయులు దాడి చేశారు. ఈ సంఘటనలో గాయపడిన వీరు నరసరావుపేటలో మహాత్మాగాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిని చిలకలూరిపేట వైసీపీ ఇన్‌చార్జ్ కావటి శివనాగ మనోహర్ నాయుడు శుక్రవారం పరామర్శించారు. పార్టీ తరుపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట పలువురు వైసీపీ ముఖ్యనేతలు గ్రామ పార్టీ నాయకులు ఉన్నారు.

## ప్రైవేట్ బస్సు బోల్తాపడి వ్యక్తి దుర్మరణం



మాచర్ల, మేజర్ న్యూస్ : అతివేగంగా వస్తున్న ప్రైవేట్ బస్సు అదుపుతప్పి బోల్తా పడడంతో ఒకరు మృతి చెందిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున మాచర్ల మండలంలోని నాగార్జునసాగర్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.హైదరాబాదు నుండి పోరుమామిళ్ల వెళ్తున్న ఏపి 39 యుజె 5401 నెంబర్ గల షాను ట్రావెల్స్ కు చెందిన బస్సు నాగార్జునసాగర్ యస్ టర్నింగ్ దాటి కొత్తగా బ్రిడ్జి కడుతున్న సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది.ఆ బస్సులో ప్రయాణిస్తున్న ప్రకాశం జిల్లా వలేటిపాలెం గ్రామానికి చెందిన కోయిలకుంట నరేష్ బాబు అను వ్యక్తి మృతి చెందాడు.ఈ ఘటనపై విజయపురి సౌత్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మాచవరంలో క్రీస్తు దేవాలయ నిర్మాణ పనులు వేగవంతం



మాచవరం, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన మాచవరం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో క్రీస్తు లూధరన్ చర్చి నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుచున్నాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీకి చెందిన క్రీస్తు లూధరన్ సంఘం తమ సొంత డబ్బులతో ఇప్పటివరకు చర్చి నిర్మాణ పనులను పూర్తి చేయడం జరిగింది.

## గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



శుక్రవారం ఉదయం పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురజాల రెవెన్యూ డివిజన్ పరిధిలో వస్తున్న భూ సమస్యలు మరియు రెవెన్యూ సంబంధించిన సమస్యలు గురించి వివరాలు సేకరించారు. అదేవిధంగా ఎంతమంది రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సిబ్బంది పనిచేస్తున్నారు వారి వివరాలని సేకరించారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి కి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి రమాకాంత్ రెడ్డి మరియు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలిసారిగా గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును రెవెన్యూ డివిజన్ అధికారి రమణ కాంత్ రెడ్డి సాదరంగా కార్యాలయానికి ఆహ్వానించారు.

## బాబాకు లక్ష మల్లెల అర్చన



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక విద్యానగర్ మూడో లైన్‌లోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత శ్రీ సాయినాధుని సన్నిధానంలో గురు పౌర్ణమి మహెూత్సవాల సందర్భంగా శుక్రవారం లక్ష మల్లెల అర్చన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు ఆష ష్ శర్మ నిర్వహణలో బాబా మూల విరాట్ కు పంచామృత అభిషేకాలు,అర్చనలు అలంకరణ, జరిగాయి. భక్తులు ధవళ వస్త్రధారులతో బాబాకు లక్ష మల్లెల అర్చన నిర్వహించారు .సామూహికశ్రీ సాయిరాం నామ అఖండ సంకీర్తన జరిగింది.అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు య డ్లపాటి అశోక్ కుమార్,అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య కార్యదర్శి య డ్లపా టి స్వరూప రాణి కార్యదర్శి మొవ్వా సంజీవరావు, ఆవుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## వివాలో “ఐక్యరాజ్యసమితి నమూనా “ సదస్సు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** అంతర్జాతీమ వ్యవహారరాలపై అవగాహన మరియు నాయకత్వ నైపుణ్యాలు అభివృద్ధి చెందేలా వివా ది స్కూల్ విద్యార్థులు నిర్వహిస్తున్న మోడల్ యునైటెడ్ నేషన్ (ఐక్యరాజ్యసమితి నమూనా) కార్యక్రమం ప్రారంబోత్సవానికి ముఖ్య అతిధిగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు కృష్ణదేవరాయులు హాజరుకాగా, గౌరవ అతిధులుగా ఎమ్మెల్సీ కె. లక్ష్మణరావు, జార?ండ్ రాష్ట్ర రిటైర్డ్ డీజిపి మండవ విష్ణువర్ధన్ రావు, వివా ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ హాజరయ్యారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ సదస్సులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ పాఠశాలలనుండి 360 మంది విద్యార్థులు పాల్గొని ఐక్యరాజ్యసమితిలో భాగమైన ప్రతినిధుల సభ, భద్రత మండలి, సచివాలయం, అంతర్జాతీయ న్యాయస్థానం, ఆర్థిక సాంఘీక మండలి సభ్యులుగా ఏర్పడి చర్చించనున్నారు. ఈ సంధర్భంగా పార్లమెంటు సభ్యులు లావు కృష్ణదేవరాయులు మాట్లడుతూ మోడల్ యునైటెడ్ నేషన్స్ సదస్సు నిర్వహణ వలన భావితరాల వారికి ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు తెలుస్తాయని తద్వారా భావి నాయకులుగా, పరిణితి చెందిన పౌరులుగా ఎదుగుతారని అన్నారు. భారతదేశం శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, పరిశోధనారంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతూ, ఐక్యరాజ్యసమితిలో కీలక భూమిక పోషించే స్థాయికి ఎదుగుతుందన్న అశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులను అభినందించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లడుతూ 1945లో ఏర్పడిన ఐక్యరాజ్యసమితిలో 193 దేశాలు భాగస్వామ్యం అయ్యాయని అందులో కీలకమైన భద్రతా మండలిలో ఐదు దేశాలు మాత్రమే శాశ్వత సభ్యులుగా ఉన్నారనీ భద్రతా మండలి సభ్యులను పెంచి దానిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలని విద్యార్థులు చర్చించాలని సూచించారు. వివా ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ విద్యార్థుల సమిష్టి కృషి ద్వారా అద్భుతాలు సృష్టించగలుగుతారన్న విషయాన్ని ఈ కార్యక్రమం ద్వారా నిరూపిస్తున్నారని అన్నారు. ఇతర పాఠశాలలనుండి వచ్చిన విద్యార్థులకు స్వాగతం పలికారు. యమ్.యూ.ఎస్ సంధానకర్తలు బుషి రాజ్, రణవీర్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎల్ కమాండర్ కె.ఎస్.రావు, ప్రిన్సిపాల్ సిహెచ్. సరళ, మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## రహదారులా... మృత్యు కుహరాలా....







### నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు...

**గుంటూరు సిటీ ( మేజర్ న్యూస్):** అసలే గుంటల మయంగా ఉన్న గుంటూరు చిన్నపాటి వర్షానికి ఆయా గుంటలో నీరు చేరి మృత్యు కుహరాలుగా మారుతున్నాయి. అక్కడక్కడ మ్యాన్ హెూల్స్ కూడా నిండిపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాడంతో ఆయా పరిసర ప్రాంతాలన్నీ దుర్వాసనతో నిండిపోయాయి. వర్షాకాల సమయంలో పాదాచారులు, వాహన సదువులు రోడ్లపైకి వెళ్లాలంటే భయమేస్తుంది. ఎక్కడ ప్రమాదాలకు కుదిరి కావాల్సి వస్తుందని భయపడుతున్నారు. వాహనదారులైతే ప్రమాదాలకు గురవుతున్నారు. గుంటలమయంగా ఉన్న రహదారులను సరి చేయాల్సిన కార్పొరేషన్ అధికారులు నిమ్మకు నిరోధినట్టు వివరిస్తున్నారు. నగరాన్ని అభివృద్ధి చేస్తామంటూ వాగ్దానాలు గుప్పిస్తున్న ప్రజాప్రతినిధులు అసలు పట్టించుకోవడం లేదు. నిత్యం ప్రజలతో వాహనాలతో రద్దీగా ఉండే నగరం నడిబొడ్డున ఉన్న అరండల్ పేట ప్రధాన రహదారి అంతా గుంటలు మయంగా మారింది. చిన్నపాటి వర్షానికి ఆయా గుంటలో నీరు చేరి అటు పాదాచార్యులకు ఇటు పాదాచారులకు, ఇటు వాన చోదకులకు మారింది. అటుగా సంచరించే కార్పొరేషన్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్టుగా వివరిస్తున్నారే తప్ప రహదారికి మనమ్మతులు చేసి నగర ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా చూద్దామనే ఆలోచన లేకుండా పోయింది. రోడ్ల మరమ్మత్తులు చేపట్టడంలో కార్పొరేషన్ విభాగం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోంది. సంబంధిత కార్పొరేటర్ దగ్గర నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు ఏమి పట్టించుకోవడం లేదని ఆరోపణలు విమర్శలు స్థానికుల నుంచి బలంగా విన వస్తున్నాయి. పాద చారులు, వాహన చోదకులురోడ్డు ప్రమాదాల బారిన పడకుండా రోడ్లపై ఉన్న గుంటలను పూడ్చి, మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగరవాసులు ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## మంచి పౌరులుగా దేశాభివృద్ధికి కృషి చేయాలి

### జేఎన్ టీయూ ప్రొఫెసర్ బాలకృష్ణ

### కళ్ళంలో ఘనంగా డిగ్రీ పట్టాల ప్రదానోత్సవం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఇంజనీరింగ్ విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కాకినాడ జే ఎన్ టి యు డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ ప్రొఫెసర్ బాలకృష్ణ కోరారు. గుంటూరు శివారు చౌడవరం కళ్ళం హరనాధరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మొట్టమొదటి సారిగా స్వయంప్రతిపత్తి హెూదాలో 2024 వ విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాల ప్రధానోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జె ఎన్ టి యు, కాకినాడ ప్రొఫెసర్ బి బాలకృష్ణ , డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు . డిగ్రీ పూర్తి చేసిన 700 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాల ను ప్రదానం చేశారు. సభకు కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కళ్ళం మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. కళాశాల డైరెక్టర్ ఉమా శంకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. క్రమశిక్షణతో కూడిన విద్య, ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ బి ఎస్ బి రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల స్థాపించిన 11 సంవత్సరాలలో ప్రముఖ విద్యా ప్రమాణాలు కలిగిన ఎన్ బి ఎ, నాక్- ఏ గ్రేడు గుర్తింపు మరియు స్వయం ప్రతపత్తిని సాధించడం తో పాటు 2024 వ విద్యా సంవత్సరంలో డిగ్రీ పట్టా ప్రదానోత్సవ స్నాతకోత్సవం జరుపు కోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రదానోత్సవం కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా వేషధారణ లో డిగ్రీ పట్టా ను పొందారు. చివరగా ముఖ్య అతిధిని కళాశాల చైర్మన్ కళ్ళం మోహన రెడ్డి, డైరెక్టర్ మువ్వా ఉమాశంకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. డిగ్రీ పట్టా ప్రదానోత్సవం లో కళాశాల వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కష్టపడిన వారికి కచ్చితంగా టీడీపీలో తగిన గుర్తింపు ఉంటుంది

### శాలివాహన నాయకుడు ఈమని బాలుతో పల్లా శ్రీనివాస్



**గుంటూరు మేజర్ న్యూస్** టీడీపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ గారిని శుక్రవారం తన కార్యాలయంలో శాలివాహన రాష్ట్ర నాయకుడు ఈమని బాలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అధ్యక్ష పదవికి అన్ని విధాల అర్హులు పల్లా శ్రీనివాస్ అని మరియు ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకువెళుతున్న వేళ రాజధాని లో శరవేగంగా పనులు జరుగుతున్నాయి అని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు అలాగే టిడిపి జెండాని గత పదేళ్లుగా మోస్తూ ఉన్న మాలాంటి యువకులకి తగిన న్యాయం చేయాలని పల్లా శ్రీనివాస్ గారితో వివరించడం జరిగింది. అని ఈమని బాలు విలేకరుల సమావేశంలో తెలియజేసారు యువ నాయకుడు నారా లోకేష్ మరియు సీఎం చంద్రబాబు నాయుడు గారు ప్రతి సమస్యని పరిష్కరిస్తున్న విధానం చాలా ఆనందదాయ కమని అందులోనూ ప్రజలకి మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉండటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు అలాగే టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కష్టపడిన వారికి కచ్చితంగా ఈ పార్టీలో తగిన గుర్తింపు జరుగుతుందని తొందరలోనే అది నెరవేరుతుందని తెలియజేసారు.

# విస్తృతంగా నిర్వహించిన ఫ్రైడే - డ్రై డే



నగర ప్రజలకు సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ లాంటి జ్వరాలపై అవగాహన కార్యక్రమాలు



## 64 డివిజన్లో ఫ్రైడే - డ్రై డే అవగాహన కార్యక్రమం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డెంగ్యూ మలేరియా డయేరియా వ్యాధులను అరికట్టేందుకు ప్రజలకు వాటి నివారణకై అవగాహన కార్యక్రమాలను, విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతంగా నిర్వహించింది. శుక్రవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించిన "ఫ్రైడే -డ్రై డే " కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం 30 డివిజన్లో జిల్లా కలెక్టర్ జి సృజన, తూర్పు నియోజకవర్గం నాలుగవ డివిజన్లో పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్రావు, పశ్చిమ నియోజకవర్గం 46వ డివిజన్లో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సైతం పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. విజయవాడ నగరపాలక సంస్థ 64 డివిజన్లోనూ "ఫ్రైడే - డ్రై డే" కార్యక్రమం ద్వారా మలేరియా, డెంగ్యూ, డయేరియా వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు డివిజన్ కార్పొరేటర్లు, హెల్ సెక్రటరీలు, ఎమినిటీ సెక్రటరీలు, ప్రజారోగ్య సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వర్షపు నీటి నిల్వలు వల్ల పుట్టే దోమలు, వాటి ద్వారా సోకే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన నివారణ పద్ధతులు ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పడమే కాకుండా... ప్రతి శుక్రవారం ఇంటిలో ఉన్న నీటి నిల్వలైన వాడేసి పడిన కొబ్బరి చిప్పలు, రోలు, టైర్లు, పూల కుండీలు, ఫ్రిడ్జ్ బయట భాగంలో నిల్వ ఉండే నీరు, కూలర్ లో ఉన్న నీరు, ఇలా ప్రతి వస్తువులో నిల్వ ఉన్న నీటిని వారంలో ఒకసారి, అదే ప్రతి శుక్రవారం, డ్రై డే గా మార్చుకోవాల్సిందిగా, ఆ నీటి నిల్వలను పారవేసి శుభ్రపరచుకుటం వలన, దోమలు పుట్టే అవకాశం ఉండవని, తద్వారా దోమలు వల్ల కలిగే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి జ్వరాలు సోకవని, ప్రజలు ఆరోగ్యంగా ఉండవచ్చని అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్లు, విజయవాడ నగర పలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కేవీ సత్యవతి, డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గీత బాయ్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, ప్రభుదాస్, శివరామకృష్ణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్ బాబు డాక్టర్ రామకోటేశ్వరరావు డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏ యస్ ఎన్ ప్రసాద్, శ్రీనివాస్, సామ్రాజ్యం, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ ఇంచార్జ్ కమిషనర్ పరిశీలన

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ శుక్రవారం సాయంత్రం తన పర్యటనలో భాగంగా ఈఎస్ఐ హాస్పిటల్ దగ్గర ఉన్న పారిశుద్ధ నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ పక్కగా జరగాలని సైడ్ డ్రైన్లు ఎప్పటికప్పుడు పూడికలు తీస్తూ వర్షపు నీటి నిలువలు ఎక్కడ లేకుండా చూసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని. వర్షం నిరంతరాయంగా పడుతున్నందున సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ నే కాకుండా సైడ్ డ్రైన్ల పరిశుభ్రపరుస్తూ ఉండాలని అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జోనల్ కమిషనర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశాలు ఇచ్చారు

## ఫ్రైడే డ్రైడే పాటిద్దాం.. డెంగ్యూ, మలేరియాలను నివారిద్దాం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** చిలకలపూడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వి.శ్రావ్య పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఆషా, ఆరోగ్య కార్యకర్తల ద్వారా దోమల నియంత్రణ కొరకు ప్రతి శుక్రవారం డ్రై డే గా కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహ దర్శనముల ద్వారా ఇళ్ళలోఉన్న నిల్వ నీటిలోని లార్వాలను తొలగించుట, నీటి నిల్వలు ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, టైర్లు, వృధాగా పారవేసిన ప్లాస్టిక్ బాటిల్లు, టైర్లు, వృధాగా పారవేసిన ప్లాస్టిక్ కుండీలు, ఇతర గృహపకరణాలను శుభ్రము చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుచున్న ఎల్సిడిసి సర్వే ద్వారా అనుమానిత లక్షణాలున్న కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి వ్యాధి నిర్ధారణ కొరకు పంపించినచో అవసరమైన వారికి ఎండిటి మందులను అం దించుట జరుగుతుందని తెలియజేశారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి పి.మురళి మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ఆరోగ్య విద్య, విస్తరణాధికారి బి. శివసాంబి రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణ చర్యలపై ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజలలో చైతన్యము కలిగించవలసినదిగా వైద్య సిబ్బంది కి తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు టీం వర్క్ గా వెళ్లి గృహ దర్శనములు చేసి లార్వాలు ఉన్న నీటి నిల్వలు గుర్తించి తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏ. నాగమణి ఏఎన్ఎం, కే బాలాజీ, సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషణ ట్రాకర్ లో వివరాలను పొందుపరచండి

### రాష్ట్ర కో-ఆర్డినేటర్ జె.సునీత

**విజయవాడ, మేజర్ న్యూస్ :** అంగన్వాడి కేంద్రాలలో 0 నుండి 6 సంవత్సరాల పిల్లల, గర్భవతులు, బాలింతల సంపూర్ణ పోషణే లక్ష్యంగా వివిధ శాఖల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పోషణ అభియాన్ కార్యక్రమాలలోభాగంగా రూపొందించబడిన పోషణ ట్రాకర్ అప్లికేషన్ ద్వారా లబ్దిదారుల పోషణా స్థితిని తెలుసుకోవడం అంగన్ వాడీ కార్యకర్తలకు ఎంతగానో సహాయపడుతుందని రాష్ట్ర కోఆర్డినేటర్ జె. సునీత అన్నారు. పోషణ ట్రాకర్ అప్లికేషన్ నిర్వహణ నమోదు పర్యవేక్షణలో భాగంగా అంగన్వాడి కేంద్రాల రాష్ట్ర కో ఆర్డినేటర్ జె. సునీత బడవపేట,నెహ్రూ నగర్ అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నుండి 6 సంవత్సరాల పిల్లల్లో పెరుగుదలను క్రమం తప్పకుండా ప్రతి నెలా పర్యవేక్షించడం చాలా ముఖ్యమని ఇది పిల్లల్లో పోషకాహార లోపాన్ని ముందుగానే గ్రహించడానికి, సరైన పోషణను అందించడానికి తల్లిదండ్రులకు సహాయపడుతుందని తెలుపుతూ, అంగన్ వాడీ కార్యకర్తలు దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకొని ప్రతీ నెలా క్రమం తప్పకుండా పిల్లల సరైన ఎత్తు, బరువు వివరాలను అప్లికేషన్ లో పొందుపరచాలని సూచించడం జరిగింది. అలాగే అంగన్ వాడీ కేంద్రంలో నమోదు కానీ అర్హులైన లబ్దిదారులందరిని చేరుకొని, ప్రభుత్వం అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు.అదేవిధంగా రోజువారీ అంగన్ వాడీ కేంద్రంలో జరిగే కార్యక్రమాల వివరాలను క్రమం తప్పకుండా అప్లికేషన్ లో పొందుపరచాలని సూచించడం జరిగింది. పర్యవేక్షణలో విజయవాడ సెక్టార్ సూపర్ వైజర్ రెహానా అగన్వాడి సూపర్వైజర్ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ని కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. పెండింగ్ కేసులను తగ్గించడానికి, లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే విధంగా న్యాయశాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేసి బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయటం పై చర్చించారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందించేలా, పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## సోనీ ఇండియా నుంచి బ్రావియా 3 టెలివిజన్ సిరీస్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** హోమ్ ఎంటర్టైన్మెంట్ టెక్నాలజీలో గణనీయమైన ముందడుగు వేస్తూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బ్రావియా 3 సిరీస్ టెలివిజన్లను విడుదల చేసినట్లు సోనీ ఇండియా ప్రకటించింది. వీక్షణ అనుభవాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడిన ఈ సిరీస్ అద్భుతమైన డిజైన్తో అత్యాధునిక ఫీచర్లను మిళితం చేయటంతో పాటుగా, అసమానమైన చిత్ర నాణ్యత, లీనమయ్యే ధ్వని, సహజమైన వినియోగదారు ఇంటర్ఫేస్ను అందిస్తుంది. కొత్త బ్రావియా 3 టివి సిరీస్ 43, 50, 55, 65, 75, 85 అంగుళాల సైజుల్లో అందు బాటులో ఉంది. ఈ మోడల్లు భారతదేశంలోని అన్ని సోనీ సెంటర్లు, ప్రధాన ఎలక్ట్రానిక్ స్టోర్లు, ఇ-కామర్స్ పోర్టల్లలో అందుబాటులో ఉంటాయి.

## శాంసంగ్ నుంచి గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ అల్ట్రా, బడ్స్ 3 సిరీస్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తమ సరికొత్త గెలాక్సీ బడ్స్ 3, గెలాక్సీ బడ్స్ 3 ప్రో, గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ అల్ట్రా స్మార్ట్వాచ్లను ముందస్తు ప్రీ ఆర్డర్ చేసే వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్లను ప్రకటించింది. ప్రతి ఒక్కరికీ సమగ్రమైన వెల్నెస్ అనుభవాలను అందించడానికి రూపొందించబడిన వేరబల్ పరికరాల ద్వారా మరింత మందికి గెలాక్సీ ఏఐ శక్తిని గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ అల్ట్రా విస్తరింపజేస్తాయి. గెలాక్సీ వాచ్ 7ని ముందుగా బుక్ చేసుకునే కస్టమర్లు రూ. 8000 విలువైన మల్టీ బ్యాంక్ క్యాష్బ్యాక్ లేదా రూ. 8000 విలువైన అప్గ్రేడ్ బోనస్ పొందుతారు. అయితే గెలాక్సీ వాచ్ అల్ట్రా ని ముందుగా బుక్ చేసుకునే కస్టమర్లు రూ. 10 వేలు విలువైన మల్టీ బ్యాంక్ క్యాష్బ్యాక్ లేదా రూ. 10 వేలు విలువైన అప్గ్రేడ్ బోనస్ను పొందవచ్చు.

## సైఫ్ జోన్ అధికారులతో కలిసి బి2బి సమావేశాలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** అసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్), షార్జా ప్రభుత్వం, యూఏఈ సహకారంతో, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య మద్దతుతో యూఏఈ ద్వారా ప్రపంచవ్యాప్తంగా మీ వ్యాపారాన్ని విస్తరించడం శీర్షికన బి2బి సమావేశాలు విజయవంతంగా నిర్వహించింది. నోవాటెల్ వరుణ్లో ఈ నెల 17 నుండి 19వ తేదీ వరకు ఈ సమావేశాలు జరిగాయి. యూఏఈలోని షార్జా ఎయిర్పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీ జోన్ అందించే లాభదాయకమైన అవకాశాలను అన్వేషించాలనే ఆసక్తి కలిగిన, 70 కంటే ఎక్కువ కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొనటం ద్వారా అద్భుతమైన స్పందన లభించింది. అసోచామ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్, యాక్సిస్ ఎనర్జీ గ్రూప్ సీఎండీ రవి కుమార్ రెడ్డి కటారు ఈ కార్యక్రమం పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు.

## దివ్యాంగునికి ట్రై సైకిల్ వితరణ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** పెడన 11 వార్డుగూడెంకు చెందిన గూడురు ఏసోబు అనే వ్యక్తి గతంలో ఆక్సిడెంట్ జరిగి తనకు కాలు తీసేయడం జరిగింది. వృత్తి రీత్యా చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పేద కుటుంబానికి చెందిన అతను ట్రై సైకిల్ కొనుక్కోలేని పరిస్థితి. విషయం తెలుసుకున్న సహాయ ఫౌండేషన్ సభ్యుడు తాతా సాయిరాం సహకారంతో వారికి ట్రై సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మోహమ్మద్ ఉస్మాన్ భాషా, విద్యా విభాగం కమిటీ చైర్మన్ మట్టా రాధాకృష్ణ మూర్తి, మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ, రౌతుల ప్రసాద్,తాతా సాయిరాం, బట్ట దుర్గ శంకర్, సుమంత్, విఘ్నేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల్లో విద్వేషాలు సృష్టిస్తున్న జగన్

## రోజుకొక కుట్ర చేస్తున్నాడు: ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వారి కార్యాలయం నందు శాసనసభ్యులు నసీర్ మాట్లాడుతూ జగన్ రెడ్డి మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూటమి ప్రభుత్వం మీద అబద్ధాలు అసత్య ఆరోపణలు చేయడం వైసీపీ వారికి అజెండాగా మారిందన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గిరిజన మహిళను వైసీపీ నేత విజయసాయిరెడ్డి వంచించిన విషయం సాక్షాధారంతో సహా బట్టబయలైనందువల్ల ఈ అంశాన్ని పక్కదారి పట్టించెందుకు వినుకొండలో వైసీపీ కార్యకర్తల అంతర్గత వివాదాన్ని మా పార్టీపై నెట్టేందుకు జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారు. నిన్న పల్నాడు జిల్లా వినుకొండలో ఇద్దరు మైనార్టీ సోదరుల జిలాని, రషీద్ ల మధ్య జరిగిన వివాదంలో ఒకరు బలయితే దానిని కూడా తెలుగుదేశం పార్టీ పై నెట్టే కుట్రలు చేస్తున్నారన్నారు. మృతుడు రషిదు హంతకుడు జిలాని వీరి ఇరువురు గతంలో వైసీపీ పార్టీకి చెందిన వారేనని గుర్తు చేశారు. గత ఏడాది తొలి ఏకాదశి రోజున వినుకొండలో వీరి మధ్య తలెత్తిన వివాదం అన్నారు. రషీద్ వల్ల వేధింపులకు గురవుతూ జిలాని హంతకుడుగా మారాడని వారిరువురు మధ్య ఉన్న గొడవలు వల్ల జరిగిన హత్యకు ఈ సంఘటనకు రాజకీయ రంగు పులవటం దుర్మార్గమన్నారు .

జగన్ శవ రాజకీయాలు చేయటం వైసీపీ పార్టీ కార్యకర్తల మధ్య వ్యక్తిగత వ్యవహారం వినుకొండలో జరిగిన హత్య కారణమైతే బెంగళూరు నుండి వినుకొండ కి హడావుడిగా వచ్చి ఇక్కడ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయటం సరికాదన్నరు.అబద్ధాలు అసత్యాలు అవినీతి కలిపితే జగన్ రెడ్డి అన్నా విషయం వినుకొండ సంఘటన ద్వారా మరోసారి స్పష్టమైనది అన్నారు. కర్నూలు జిల్లాలో అబ్దుల్ సలాం కుటుంబం బలం మరణానికి కారణం వైసీపీ నేతలు కాదా అని అడిగారు. నరసరావుపేటలో మసీదు స్థలం కాపాడటానికి ప్రయత్నించిన మైనారిటీ నేత ఇబ్రహీంను నడిరోడ్డుపై గొంతు కోసి చంపిన వైసీపీ నేతలను కాపాడింది తాడేపల్లి ప్యాలెస్ పెద్దలు కాదా అని గుర్తు చేశారు. గడిచిన 5 ఏళ్ల పాలనలో సుమారు 18 మందికి పైగా మైనార్టీల సోదరులను హతమార్చి వారి ఆస్తులను వైసిపి నేతలు కబ్జా చేశారన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి: ఎస్పీ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యస్ సతీష్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న ఏ .వో, ఏ సెక్షన్ , బి.సెక్షన్, సి సెక్షన్ సూపరింటెండెంట్ లు మరియు మినిస్టీరియల్ సిబ్బంది అందరూ జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా చాంబర్ నందు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులు మరియు పోలీసు సిబ్బందికి సంబంధించి వివిధ కారణాలు, సమస్యలు వల్ల డి పి ఓ కు వస్తూంటారని వారికి సంబంధించిన సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం అందరం కలిసి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎ. ఓ వేంకటేశ్వర రావు, హిమవంతరావు, శంకర రావు, సందాని బాషా, షరిఫ్, బాషా మరియు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు

## లలితా పీఠం అమ్మవారికి ఆషాడం సారే



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు చౌడవరం శ్రీ లలితా పీఠంలో శుక్రవారం అమ్మవారికి ఆషాడ మాసం సారే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పలు రకాల కూరగాయలతో శాకాం బరిగా అలంకారం ఏర్పాటు చేశారు. లలిత పీఠం వ్యవస్థాపకులు మేళ్లచెరువు సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో పలు రకాల పూజలు ఘనంగా జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసేందుకు నిర్ణయం



**గుంటూరు, మేజర్ న్యూస్:** కలక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్లో "జిల్లా స్థాయి స్పాన్సర్షిప్ & ఫోస్టర్ కేర్ అప్రూవల్ కమిటీ" సమావేశము జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశము నందు స్పాన్సర్షిప్ & ఫాస్టర్ కేర్ అప్రూవల్ కమిటీ సభ్యులు స్పాన్సర్షిప్ కార్యక్రమమునకు అర్హులైన 417 మంది లబ్దిదారులను ఎంపిక చేసి వారికి నెలకు రూ.4,000/-లు చొప్పున ఏప్రియల్, 2023 నుండి సెప్టెంబర్, 2023 వరకు ఆర్థిక సహాయం అందజేయాలని నిర్ణయించారు. ఫోస్టర్ కేర్ కార్యక్రమము క్రింద 1 లబ్దిదారునకు నెలకు రూ.4,000/-లు చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని చెప్పారు, పాక్షిక అనాథలు, హెచ్ ఐ వి కి గురైన తల్లితండ్రుల 18 సంవత్సరం లోపు పిల్లలకు గ్రామ స్థాయి నుండి గుర్తించిన సదరు పిల్లలకు రెండు సంవత్సరముల వరకు నెలకు రూ.4000/- ల చొప్పున ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుంది. ఈ సమావేశములో ఎం. ఉమా దేవి, జిల్లా స్త్రీ & శిశు సంక్షేమసాధికారత అధికారి, గుంటూరుబీ సి.హెచ్. విజయ్ కుమార్, జిల్లా బాలల పరిరక్షణాధికారి, గుంటూరు బీ జి.ఏ. ప్రమీల, చైర్ పర్సన్, బాలల సంక్షేమ సమితి, గుంటూరు బీ టి. దుర్గా భవాని, ప్రొటెక్షన్ ఆఫీసర్ (నాన్-ఇన్స్టిట్యూషనల్ కేర్), గుంటూరు బీ బి. శ్రీలత, సోషల్ వర్కర్ కం ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేటర్, ప్రత్యేక దత్తత సంస్థ, గుంటూరు , బి. తిరుపతి రావు, స్టేట్ కో-ఆర్డినేటర్, బచ్ పన్ బచావో ఆందోళన్ వారు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీమద్భగవద్గీత ప్రవచనం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం పద్మావతి కళ్యాణ వేదికపై శుక్రవారం మాటూరి జగన్మోహనరావు, చెన్నలక్ష్మి దంపతులు సౌజన్యంతో గత నాలుగు రోజుల నుంచి నిర్వహిస్తున్న "శ్రీమద్భగవద్గీతలోని అక్షర బ్రహ్మయోగంపై ఆధ్యాత్మిక ప్రవచనం శుక్రవారం ముగిసింది. తొలుత ఆలయ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్మయామిషన్ బ్రహ్మచారి సువీరానందస్వామి చిన్మయామిషన్ ప్రవచిస్తూ శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునితో సకామ కర్మయోగులను క్రమముగా అభిమాన దేవతలు స్వర్గాదిలోకములకు చేర్చుతారన్నారు. శుక్ల, కృష్ణమార్గములు అని ఈ రెండు మార్గములు వ్యవహార ప్రసిద్ధి కలదన్నారు. దేవయాన మార్గమున వెళ్లువారు పరమగతిని పొంది తిరిగిరారన్నారు. పితృయాన మార్గమున వెళ్ళు వారు తిరిగివచ్చి జననమరణచక్రములో పడతారన్నారు. ఈ తత్త్వ రహస్యమును తెలిసిన యోగి వేదపఠనము వలనను సనాతన పరమపదమును చేరుతారన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు సువీరానందస్వామిని ఘనంగా సత్కరించారు.

## శైలజ కుటుంబ సభ్యులను పరామర్శించిన బూర్ల



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం ఏటుకూరు గ్రామం, చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెంలో నివాసం ఉంటున్న పేరుపోగు దావీదు, ఇంద్రమ్మల కుమార్తె శైలజ ను ఇటీవల కిరాతకంగా చంపడం జరిగినది. వారి కుటుంబ సభ్యులను ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు శుక్రవారం ఏటుకూరులో పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు తిరిగి పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. బాధిత కుటుంబాలకి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## కన్నాని పరామర్శించిన బూర్ల



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ను శుక్రవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి రామాంజనేయులు పరామర్శించారు. కన్నా ఇటీవల చేతికి శస్త్ర చికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన స్వగృహంకు వెళ్లి రామర్శించినారు. వారి యోగక్షేమాలు అడిగి.. త్వరగా కోలుకోవాలని రామాంజనేయులు ఆకాంక్షించారు.

## చోరీ సంఘటనపై కేసు నమోదు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ సంఘ టనపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి పై హాస్పిటల్స్ ప్రాంతంలో ఈ సంఘటన జరగటం పలువురుని కలవరపాటుకు గురిచేస్తుంది. అగంతకులు తాళాలు పగల కొట్టి పక్కపక్క షాపుల్లో చోరీ కి తెగపడ్డారు. కొత్తపేట న్యూభారతి ఎక్సరే లో రూ.10 లక్షలు, శ్రీ కోదండ రామా మెడికల్ స్టోర్ నందు రూ.30 వేలు నగదు చోరీ జరిగిందని ల్యాబ్ నిర్వాహకులు నాగభూషణం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలిసిన వెంటనే సీఐ అన్వర్ భాష ఆదేశాల మేరకు కొత్తపేట ఎస్సై తరంగణి, క్లూస్ టీం వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# 35 సంవత్సరాలు గడుస్తున్నా గుర్తింపు దక్కలేదు



ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చినా ఆధార్, రేషన్, ఓటరుగా గుర్తింపు లేదు
నిరుపేద కుటుంబం పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న సంబంధితశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా నిరుపేద కుటుంబాల జీవన విధానం మారకపోవడమే కాకుండా ప్రభుత్వం నుండి అందించే పథకాలు అందని ద్రాక్ష గానే మిగిలిపోతున్నాయి. ఇందుకు ఉదాహరణ కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, కొక్కిలిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ప్రధాన కాలువ గట్టుపై నివాసముంటున్న యానాది కుటుంబానికి చెందిన రాచూరి నాంచారయ్య కుటుంబమే నిదర్శనం. వీరు పెదప్రోలు గ్రామపంచాయతీ పరిధిలో జన్మించి అక్కడనుండి బ్రతుకుతెరువు కొరకు కొక్కిలిగడ్డ పంచాయతీ పరిధిలో జీవనం సాగిస్తున్నారు. వీరు అష్ట కష్టాలు పడుతూ కుటుంబాన్ని పోషించగా వీరికి ఇద్దరు సంతానం కలిగింది. కానీ వీరివరికి ఆధార్ కార్డు కూడా లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలకు అందించారు. కానీ ఏ ఒక్క పథకాన్ని కూడా వీరు అర్హులుగా గుర్తించుకోలేకపోయారు. కనీసం రేషన్ కార్డు కూడా ఆధార్ కార్డు లేకపోవడం వలన పొందలేకపోయారు. నాంచారయ్య ఇద్దరు బిడ్డలు కలిగిన కనీసం ఆశా కార్యకర్తలు సైతం వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లడం డెలివరీ సమయంలో ప్రభుత్వం నుండి అందే సాయం అందించకపోవడం విశేషం. వీరికి ఆధార్,రేషన్ కార్డులే కాకుండా ఓటు కూడా లేని పరిస్థితి. గత 32 సంవత్సరాల నుండి అదే గ్రామంలో ఉంటూ జీవనం సాగిస్తూ వ్యవసాయ పనులు చేసుకుంటూ ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చి కనీసం ఓటరుగా కూడా గుర్తించబడలేదు అంటే అధికార యంత్రాంగం, పాలకులు నిరుపేద కుటుంబాల పట్ల ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. కనీసం వారి బిడ్డలు చదువుకోవాలన్న పాఠశాలల్లో చేరడానికి ఆధార్ కార్డు అవసరం ఇప్పటికీ గత కొన్ని సంవత్సరాల నుండి అదే గ్రామంలో అనేక క్యాంపులు నిర్వహించారు. ఆయా క్యాంపులలో ఆధార్ కార్డులు పొందిన వారు అనేకమంది ఉన్నారు. కనీసం ఆ కుటుంబానికి తెలియపరచి ఆధార్ కార్డు ఇప్పించాలనే ఆలోచన ఆ ప్రాంత నాయకులకు, వివిధ శాఖల అధికారులకు లేకపోవడం పలు విమర్శలకు దారితీస్తున్నాయి. ఇప్పటికైనా ఆ ప్రాంతంలోని అధికారులు నాయకులు ఆ కుటుంబాన్ని గుర్తించి ఆ కుటుంబానికి అవసరమైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, ఓటు గుర్తింపు కార్డు అందించి ఒక ఓటరుగా గుర్తించాలని ఆ కుటుంబం వేడుకుంటుంది. లేనిపక్షంలో మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్లో జరిగే మీకోసం కార్యక్రమానికి వెళ్లి జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్య తీసుకువెళ్లడానికి వారు సిద్ధమవుతున్నట్లు తెలుపుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ నిరుపేద కుటుంబం పట్ల ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం.

# ప్రతిభవంతుల హక్కుల గురించి అవగాహన సదస్సు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** చైల్డ్ రైట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ల్యాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ గుంటూరు వారి సహకారంతో కారుణ్య యూత్ రూరల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో మచిలీపట్నం చిత్ర కళా సదన్‌లో ప్రత్యేక ప్రతిభవంతుల హక్కుల గురించి అవగాహన సదస్సు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డిఎల్ఎస్ఎ జడ్జి కె.వి రామకృష్ణయ్య పాల్గొని దివ్యాంగుల చట్టం దానిపై అవగాహన కల్పించారు. డిజేబుల్ అసిస్టెంట్ డైరెక్టర్ కామరాజు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ఈ విధమైన కార్యక్రమాలు ప్రత్యేక ప్రతిభావంతుల కొరకు చేయటం అనేది చాలా సంతోషించదగ్గ విషయమని ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చాలా చేయాలని కోరారు. లాంప్ డైరెక్టర్ సాల్మన్ పాల్ మాట్లాడుతూ హక్కులనేవి ప్రతి ఒక్కరికి సమానంగా ఉన్నాయని అయితే వాటిని పొందుకునే విషయంలో దివ్యాంగులు వెనుకబడ్డారని కాబట్టి మా వంతు సహాయ సహకారాలు మేము అందిస్తున్నాము అన్నారు. అంతేకాకుండా విద్య, ఆరోగ్యం విషయంలో వారికి ఆర్థికంగా సహాయం అందిస్తున్నాము, ఇలాంటి అవగాహన సదస్సులు పలు జిల్లాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. లాంప్ స్టేట్ కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ 1995 2016 దివ్యాంగుల చట్టం లో పొందుపరిచిన 21 రకాలైన దివ్యాంగులు, వారికి ఉన్న హక్కులు, సదరం పింఛన మొబిలిటీ కి



సంబంధించిన పరికరాలను ఏ విధంగా తీసుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు. కే వై ఆర్ డి సంస్థ అధ్యక్షులు తూము మధుసూదన్ రావు మాట్లాడుతూ లాంప్ సంస్థ వారు కారుణ్యతో కలిపి ఈ విధమైన చక్కటి కార్యక్రమం చేయటం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని భవిష్యత్తులో ఇంకా మరింత మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని వారు కోరారు. ఈ సందర్భంగా జిల్లా డిఎల్ఎస్ఎ జడ్జి కె.వి రామకృష్ణయ్య తో ఆంధ్రప్రదేశ్ బాలల విన్నపములు లాంప్ వారు ముద్రించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, సిడిపిఓ గ్లోరీ, లాంప్ సిబ్బంది మంగయ్య, ఎంజిఎన్ఆర్ ఫీల్డ్ అసిస్టెంట్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా చండీయాగం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : ప్రాచీన శివాలయంగా పేరొందిన రాజరాజేశ్వరి సమేత రాజశేఖర స్వామి వారి దేవస్థాన ఆవరణలో శుక్రవారం చండీయాగం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ సేవాదళం విభాగం ఆధ్వర్యంలో 20 వ సేవా కార్యక్రమాన్ని అధ్యక్షులు కొల్లిపార రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 108 మంది ఆర్యవైశ్య దంపతులచే మహాచండీయాగం నిర్వహించారు. ఆర్యవైశ్యుల కల అయిన వాసవీ అమ్మవారి ఆలయ నిర్మాణం త్వరలో చేపడుతున్న సందర్భంగా ఏ విధమైన ఆటంకాలు కలుగకుండా త్వరితగతిన నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షతో అవనిగడ్డ ఆర్యవైశ్యులు ఉద్యోగ, వ్యాపార సంస్థల యందు అభ్యున్నతి రావాలని కోరికతో గ్రామ ప్రజలందరూ శాంతి సౌఖ్యాలతో తులతూగాలని లోకకళ్యాణార్థం కొరకు క్రోధినామ సంవత్సరం ఆషాఢ శుద్ధ త్రయోదశి, మూలానక్షత్రాన్ని పురస్కరించుకుని మహాచండీయాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహాచండీయాగంలో మొత్తం 11 మంది ఋత్వికులు పాల్గొని వేదమంత్రాలతో నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి మహాచండీయాగాన్ని తిలకించి స్వామి వార్ల అనుగ్రహానికి పాత్రులయ్యారు. అవనిగడ్డ





ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్, విజయలక్ష్మీ దంపతులు ఆలయానికి విచ్చేసి హోమంలో పాల్గొనగా ఆలయ ప్రధాన అర్చకులు ఘంటశాల రాజశేఖర శర్మ, వేదపండితులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ దంపతులకు వేద ఆశీర్వచనాలు అందచేయగా పూర్ణాహుతి కార్యక్రమంలో మండలి దంపతులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన సినీ నటుడు సుమన్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గనులు, భూగర్భ & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను సినీ నటులు సుమన్ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న కల్తీ మద్యంపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. కల్తీ మద్యంలో వేలాది మంది సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఆ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## మంత్రి కొల్లుని కలిసిన జనసేన నాయకురాలు అరుణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఏపీ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను జనసేన నాయకురాలు రాయపాటి అరుణ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రాజకీయాల గురించి చర్చించారు. తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమిని చూసి వైసీపీ నేతల వెన్నులో వణుకుపుడుతోందన్నారు. రాష్ట్రాభివృద్ధి అజెండాతో ముందుకు కదులుదామన్నారు.

ఎ.వి.జి 5 లంకమ్మమాన్యంలో వర్షపు నీటిని బయటకు తీస్తూ

## వర్షపు నీటిలో నానుతున్న అవనిగడ్డ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గత 4 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అవనిగడ్డ వర్షపు నీటిలోనే నానుతుంది. దీంతో పలు కాలనీలు జలమయం అయ్యాయి. రాజశేఖరపురం, మండలీపురం, లంకమ్మమాన్యంలోని రహదారులు అన్నీ వర్షపు నీటితో మునిగిపోయాయి. గురువారం అర్ధరాత్రి నుండి అవనిగడ్డలో కురిసిన వర్షపాతం 14.06 మి.మీ.గా నమోదు అయ్యింది. కాలనీలలో మురుగు పోయే సౌకర్యం లేక వర్షపు నీరు ఎక్కడికక్కడే తిష్ట వేయడంతో విషపురుగులు ప్రధాన రహదారుల పైకి పట్టపగలే వచ్చి ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పంచాయితీ సిబ్బంది మురుగును తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పోయే మురుగు పోతూ ఉండగా, కురుస్తున్న వర్షాలకు అదే రీతిలో వర్షపు నీరు చేరుకుంటుంది. లోతట్టు ప్రాంతాలు అయిన బిసి కాలనీ, ఎస్.టి కాలనీ, 8,9 వార్డులతో పాటు పలు ప్రాంతాల్లోని రహదారులు అన్ని నీటమునిగాయి.

## దివికేగిన దిక్కార స్వరం అడిగోపుల

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కవిత్వం ద్వారా తన దిక్కార స్వరం వినిపిస్తూ సమాజాన్ని చైతన్యం పరచిన ప్రజాకవి అడిగోపుల వెంకటరత్నం అని ప్రముఖ రచయిత్రి సింహాద్రి పద్మ అన్నారు. ఆయన శాశ్వత నిద్రలోనికి వెళ్ళారు అంటే తాను నమ్మలేకపోతున్నానంటూ 20 కవిత సంపుటాలను వెలువరించిన మహాకవిగా ఆమె శుక్రవారం పేర్కొన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజనీర్‌గా పనిచేసి పదవి విరమణ చేసి మరణించే వరకు కవిత్వాన్ని రచిస్తూనే ఉన్నారని గుర్తుచేస్తూ నిలువెత్తు సూతకం ఆయన చివరి కవిత సంపుటి అని గుర్తుచేశారు. ఆయనతో రాష్ట్రంలోని పల్లె, పట్టణాల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొనటం జరిగిందని గుర్తుచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వృద్ధులకు, వికలాంగులకు, అనాథలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వృద్ధులకు, వికలాంగులకు, అనాథలకు, అభాగ్యులకు భోజనం ప్యాకెట్లను షిరిడి సాయి అన్న ప్రసాద నిర్వాహకులు చిట్టా ప్రసాద్ అందచేశారు. షిరిడి సాయి అన్నప్రసాద ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, అనాథలకు, వితంతువులకు, సాధువులకు 75 మందికి మచిలీపట్నంకు చెందిన మొన్నా వారి బోస్ 75 వ జన్మదినోత్సవం సందర్భంగా కుమారుడు, కోడలు సీతారామ్, సంధ్యారాణి కుమార్తె, అల్లుడు బి విజయలక్ష్మి, సత్యనారాయణ మూర్తి, బి భారతి, మురళీ కృష్ణ దంపతుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన భోజనం ప్యాకెట్లను చిట్టా ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.



## ప్రపంచానికి ప్రేమను పంచి సత్య సాయి బాబా

**నందిగామ, జులై 20, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి మహిళా విభాగం నందిగామ వారి ఆధ్వర్యంలో శ్రీ చక్ర మందిరం లోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి, మరిడి మహాలక్ష్మి అమ్మవారికి ఆషాడ పట్టే (సారె) సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని మహిళలతో పాటు అమ్మవారికి ఆషాడ సారె సమర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆషాడ శ్రావణమాసాలు మహిళలకు ఎంతో ప్రీతి పాత్రమైనవని దేవతామూర్తులకు ఆషాడ సారే శ్రావణ శుక్రవారం పూజలు తదితర కార్యక్రమాలతో మహిళలు మాసాంతం ఆధ్యాత్మిక కార్యక్రమాలలో గడుపుతారన్నారు. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారు అక్కడ దేవతలు నడయాడతారన్న నానుడిని ఈ సందర్భాన్ని గుర్తు చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు ఎన్నో సేవా, సామాజిక కార్యక్రమాలు చేస్తున్న వారి స్ఫూర్తి అభినందనీయమని కొనియాడారు. ఇదేవిధంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి సేవలు మరింత మెండుగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## వర్షా కాలం దృష్ట్యా ప్రజలు అప్రమంతంగా ఉండాలి



**నందిగామ, జులై 20, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం మునిసిపల్ కమీషనర్ కె హేమ మాలిని శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్లు, సచివాలయ హెల్త్ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది అందరు కలిసి ఆయా ఏరియాలలో బ్లీడింగ్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను గుర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, మన భద్రత, శ్రేయస్సు కొరకు మనమందరం అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరని పుర ప్రజలందరూ మార్గదర్శకాలను పాటించవలసిందిగా తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పురపాలక సంఘ కార్యాలయమున ఫిర్యాదులు నమోదు కొరకు ముందస్తు సమాచారం అందించేందుకు గాను పురపాలక సంఘంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగినది. ప్రత్యేక సెల్ కు యం.మురళి జూనియర్ అసిస్టెంట్ ఫోన్ నెంబర్ -9014560165 వారిని ఏర్పాటు చేసామని తద్వారా సత్వర పరిష్కార చర్యలు చేపడతామని స్పష్టం చేసారు. అదేవిదంగా ప్రజలు తమ తమ పరిసరాలలో, డ్రెయిన్ లలో చెత్త చెదారం, ప్లాస్టిక్ వేయరాదని కోరారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు తరుచుగా వస్తాయన్నారు. ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు బయట ఆహారాలకు దూరంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరు కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు.

## సైబర్ క్రైమ్స్ పై అవగాహన సదస్సు




**నందిగామ, జులై 20, మేజర్ న్యూస్:** కమిషనర్ ఆదేశాలు మేరకు నందిగామ ఏసిపి బి రవికిరణ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఎస్ గార్డెన్ లో సైబర్ క్రైమ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిది గా నందిగామ ఏ సీ పి, బి రవికిరణ్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మోసపూరిత ఫోన్ కాల్స్ పై అప్రమత్తం గా ఉండాలి అని ఈ విషయం పై తల్లీ తండ్రు లతో పాటు ఇంటి చుట్టుపక్కల వారికీ కూడా అవగాహన కల్పించాలని అన్నారు కొందరు మీకు లోన్, లక్కీడిప్ తగిలింది అని.కొంత డబ్బులు ఫోన్ పే వేయండి అని. ఓటీపీ చెప్పమని. ఓటీపీ చెప్పగానే అకౌంట్ లో డబ్బులు మాయం అవుతుంది అని కాబట్టి అప్రమత్తం గా ఉండాలని అన్నారు. సీఐ హనీష్ మాట్లాడుతూ వాట్సాప్ లో డీపీలు ముఖ్యంగా ఆడపిల్లలుయొక్క అసలు ఫోటోలు పెట్టుకో వద్దని. తెలియని వీడియో కాల్స్ లిఫ్ట్ చేయవద్దని భోధించారు ఈ కార్యక్రమం లో ఎస్ ఐ లు పండు దొర, దుర్గమహేశ్వరావు ట్రాఫిక్ ఎస్ ఐ విజయ్ సుందర్ లు మాట్లాడుతూ ప్రతి స్టూడెంట్స్ చేయాలిసిన పని ఒక్కటే చెడు యాసనాలకు బానిసలాగా మారకుండా ప్రతి స్టూడెంట్ తగు జాగ్రత్త లు తీసుకొని బావి తరాల భవిష్యత్తు బాగుటుంది అని హెచ్చరించారు.

# కర్మాగారాల్లో వరుస ప్రమాదాలకు కారకులు ఎవరో?










**అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో చనిపోతే 50 లక్షలు...**

**రాంకో సిమెంట్ కర్మాగారంలో చనిపోతే 12 లక్షలా?**

**యాజమాన్యం నిర్లక్ష్యమా... అధికారుల వైఫల్యమా....**

**తూతూ మంత్రంగా న్యాయం చేసిన నాయకులు....**

**జగ్గయ్యపేట జూలై 19 మేజర్ న్యూస్ :** మండలంలోని బూదవాడ గ్రామంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదం మరవకముందే గురువారం జయంతి పురం గ్రామంలో ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో మరో ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కార్మికుడు మూడవత్ నాగులు వయసు 40 సం. రోడ్డు క్లీనింగ్ చేసే వాహనం ఢీకొట్టడం వల్ల నాగులు తలకు బలమైన గాయం తగలడం వల్ల అక్కడక్కడే పడిపోవడం జరిగింది. ప్రమాదం జరగడంతోనే క్షతగాత్రుని వెంటనే మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించి ఉంటే ప్రాణాలను కాపాడేవారని కార్మికులు అనుకుంటున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల క్షతగాత్రునికి వైద్యం అందక పోవడం వల్ల ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడింది.ఈ యాజమాన్యం నిర్లక్ష్యం అందుకుపోవడం వల్ల ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడింది ఈ యాజమాన్యం నిర్లక్ష్యం ఆ ప్రాంత ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది. వరుస ప్రమాదాలకు కారణం యాజమాన్యం నిర్లక్ష్యమా ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపమా అని ప్రజలు చర్చించుకుంటున్నారు అంతేకాక అల్ట్రాటెక్ కర్మాగారంలో జరిగిన ఘటనలో మృతి చెందిన కార్మికులకు జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తమై బాధితులకు 50 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడంలో చూపిన చొరవ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన కార్మికుడు మృతి పట్ల లేకపోవడం అనుమానాస్పదంగా ఉంది అని ప్రజలు అనుకుంటున్నారు. రాంకో ఫ్యాక్టరీలో కేవలం యాజమాన్యం నిర్లక్ష్యం వలనే కార్మికుడు మృతి చెందడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ యాజమాన్యం బాధితులకు న్యాయం అందించకపోవడం వారిలో కలవరం పుట్టిస్తుంది. ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగిన సమాచారాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడంలో తాత్సారం చూపించి అలాగే వైద్యం అందించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించినట్లయితే క్షేమంగా ఉండేవాడని కేవలం యాజమాన్యం నిర్లక్ష్యం వలనే కార్మికుడు మృతి చెందడం జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదానికి 50 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ లో జరిగిన ప్రమాదానికి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం చేయకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. రాంకో యాజమాన్యం నుండి మృతుని కుటుంబానికి 12 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వడంలో మృతుని కుటుంబంపై రాజకీయ నాయకులు వత్తుళ్ళు ఉన్నాయని సర్వత్ర విమర్శలు గ్రామంలో వెల్లువెత్తుతున్నాయి. మృతుని కుటుంబానికి ప్రభుత్వం, అధికారులు అండగా ఉండి విచారణ జరిపించి న్యాయం చెయ్యాలని బంధువులు జయంతిపురం గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు పట్ల అవగాహన కార్యక్రమం





**గన్నవరం, జూలై 19, మేజర్ న్యూస్ :** ఆయిల్ పామ్ సాగు చాలా లాభదాయకమని, రైతులు ముందుకు వచ్చి ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని, అధిక ఆదాయాలు పొందేల రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గన్నవరం ఎంపీడీవో కార్యాలయ మీటింగ్ హాల్లో గ్రామస్థాయి ఉద్యాన, వ్యవసాయ సహాయ సిబ్బందికి ఆయిల్ ఫామ్ సాగు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ప్రారంభం నుండి ప్రభుత్వ ప్రోత్సాహకాలు లభిస్తాయని, ఈ సమాచారం రైతులందరికీ తెలియజేయాలని సూచించారు. జిల్లాలో రైతులు ప్రధానంగా వరి పంట ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి సాగు చేస్తుంటారని అన్నారు. ఎంతో లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి ప్రభుత్వ ప్రోత్సాహకాల లబ్ధి పొందేల రైతులను ప్రోత్సహించాలన్నారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ అనే కేంద్ర పథకం క్రింద ఆయిల్ పామ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట సాగు ప్రోత్సహించి రైతులకు అధిక ఆదాయం సమకూర్చడం లక్ష్యం అన్నారు. తద్వారా జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట విస్తీర్ణం పెంపు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతుల ఆదాయం పెంపు చేయడం అంతిమ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగులో ప్రభుత్వ ప్రోత్సాహకాలు రైతులకు వివరించాలని అన్నారు. ముఖ్యంగా సూక్ష్మ సేద్య పద్ధతిలో ఆయిల్ ఫామ్ సాగు మరింత లాభదాయకం కాగలదన్నారు. ప్లాంట్ మెటీరియల్ కు నూరు శాతం సబ్సిడీ, పంట నిర్వహణకు, సూక్ష్మ సేద్య సాగుకు ప్రభుత్వ సబ్సిడీలు పొందవచ్చు అన్నారు. రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి అధిక ఆదాయం పొందాలని సూచించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె. జ్యోతి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో రాష్ట్రంలో కృష్ణాజిల్లా పయనీర్ వంటిదని ఇక్కడే మొదట ఆయిల్ ఫామ్ సాగు ప్రారంభమైందని, రైతులకు అన్ని రకాల కేంద్ర రాష్ట్ర ప్రోత్సాహకాలు లభిస్తాయన్నారు. రైతులను ప్రోత్సహించే విధంగా జిల్లాలో జూలై 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు మెగా ఆయిల్ ఫామ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నోటిఫైడ్ మండలాల్లో ప్రతి గ్రామంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగుకు రైతులను ప్రోత్సహించడం, డాక్యుమెంటేషన్ చేయడం, లబ్ధిదారులను గుర్తించడం జరుగుతోందన్నారు. జిల్లా సూక్ష్మ సేద్య పథక సంచాలకులు విజయలక్ష్మి మాట్లాడుతూ సూక్ష్మ సేద్య విధానంలో ఆయిల్ ఫాం సాగు మరింత లాభదాయకంగా ఉంటుందని అన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పతంజలి ఫుడ్స్ కంపెనీ డిజిఎం జి. వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగులో ఎరువుల నిర్వహణ, నీటి నిర్వహణ ఈ రెండు యాజమాన్య పద్ధతులు సరిగా పాటిస్తే ఎకరాకు 10 టన్నుల దిగుబడి సాధించవచ్చని అన్నారు. తమ కంపెనీ రైతులకు అన్ని విధాల సహకరిస్తుందని, తగిన సూచనలు సలహాలు అందిస్తామని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతుల అనుభవాలను ఈ సమావేశంలో వివరించారు. పెదఆవుటపల్లి గ్రామ రైతు ఆళ్ల వెంకటేశ్వరరావు తన అనుభవాలు వివరిస్తూ గత ఆరేళ్లుగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎకరా 7 టన్నుల వరకు దిగుబడితో 70 వేల వరకు ఆదాయం లభిస్తోందన్నారు. 8వ ఏడాది నుండి దిగుబడి మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, ఉయ్యూరు, కంకిపాడు, పెనమలూరు మండలాల గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, పతంజలి కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో దోమల నివారణ, పరిశుభ్రత కోసం ఫ్రైడే-డ్రైడే





ఇబ్రహీంపట్నం, జూలై 19, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశాల మేరకు కొండపల్లి మున్సిపాలిటీ లో శుక్రవారం ఉదయం స్థానిక వైద్యాధికారి డా.పద్మావతి ఆధ్వర్యంలో కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమావేశమందిరంలో కొండపల్లి మునిసిపల్ కమీషనర్ వై.శంకర్ నాయక్ అధ్యక్షతన ఎ.యన్.యం లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి డా.పద్మావతి మాట్లాడుతూ దోమల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి ఆరోగ్యసిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం దోమ కాటు వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా జ్వరాల వలన ప్రజలను కాపాడడం కోసం, ఇళ్ళలో వాడే ఫ్రిజ్జులు, పూలకుండీలు, ఖాళీ కొబ్బరి బొండాలలో చేరే నీరు వంటి వాటిలో ఎక్కువ రోజులు నిల్వ ఉండే నీటిలో లార్వా తయారు అవుతుందని ఆ లార్వా వృద్ధి చెంది దోమలు తయారు అవుతాయని తద్వారా ఇళ్ళలోనే దోమల పెరుగుదలకు మనమే దోహదం అవుతున్నామనే విషయాలు స్పష్టంగా ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా దోమల నివారణ సాధ్యం అవుతుందని తెలిపారు. అలాగే కలుషిత నీరు ఆహారం వలన టైఫాయిడ్, డైయేరియా వంటి వ్యాధులు వస్తాయని ప్రజలు పరిశుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు. కొండపల్లి మునిసిపల్ కమీషనర్ వై.శంకర్ నాయక్ మాట్లాడుతూ కొండపల్లి లో మంచి నీరు క్లోరినేషన్ చేసి ఇంటింటికీ సరఫరా చేస్తున్నామని తద్వారా సురక్షిత మంచినీరు సరఫరా చేయడం కోసం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఇంజనీరింగ్ అసిసిస్టెంట్ల ద్వారా మంచినీటి పైపుల నుండి నీరు సేకరించి సైతం వాటర్ టెస్టింగ్ కూడా విధిగా చేస్తున్నామని, అలాగే మున్సిపాలిటీ పరిధిలో కాల్వలు శుభ్రం చేస్తున్నామని, దోమల నివారణకు దోమల మందు స్ప్రే చేయిస్తున్నామని తెలిపారు. మునిసిపల్ కమీషనర్ పారిశుద్ధ్యం పరిశుభ్రత, దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధతో మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలు, కళాశాల లకు పంచాయతీ కార్యదర్శులు వారితో పాటు ఎ.యన్.యం లు నేరుగా వెళ్ళి విద్యార్థులకు డెమో ద్వారా ప్రత్యక్షంగా లార్వా వృద్ధి చెందే వాటిని చూపించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే డ్రై డే కార్యక్రమం శుక్ర, శని, ఆదివారాలలో ఏదో ఒకరోజు సచివాలయ ఉద్యోగులు అందరూ పాల్గొని ప్రతి ఇంటినీ తనిఖీ చేసి ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశం అనంతరం కొండపల్లి ఖిల్లా రోడ్డు పరిసరాలలో ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీ ముగిసిన అనంతరం మునిసిపల్ కమీషనర్, వైద్యాధికారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఎ.యన్.యంలు, ఆశకార్యకర్తల బృందం స్వయంగా కొన్ని ఇళ్ళను తనిఖీ చేసి ప్రత్యక్షంగా ప్రజల ఇళ్ళలో నిల్వ ఉన్న నీటిలో వృద్ధి చెందుతున్న లార్వా ను వారికి చూపించి దోమలు వృద్ధికి ఇటువంటి నిల్వ ఉండే నీరు కారణం అవుతుందని అవగాహన కల్పించారు. అనంతరం ఇళ్లు, పరిసరాలు శుభ్రం ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని మునిసిపల్ కమీషనర్ ఆ ప్రాంత ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగేట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి బి.విజయ్ కుమార్, కొండపల్లి పంచాయతీ కార్యదర్శులు ఎం.డి.జాని పాషా, ప్రశాంత్, డి.ఆశాలత, ఎ.యన్.యం లు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సఫాన్ షాబాజ్‌ను అభినందించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ, జూలై 20, మేజర్ న్యూస్: ఢిల్లీలోని సైన్స్ ఎగ్జిబిషన్ లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన నందిగామ ప్రాంతానికి చెందిన విద్యార్థి సఫాన్ షాబాజ్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం అందరం గర్వించదగ్గ విషయం అని నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు.

శుక్రవారం శ్రీవిద్య పబ్లిక్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, షాబాజ్ ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబి షన్‌లో (హ్యూజ్ పవర్ సేవింగ్ సిస్టం బై సోలార్) అనే అంశంపై అత్యుత్తమ ప్రతిభా నైపుణ్యం కనబరిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం జరిగింది మన నందిగామ ప్రాంతానికి గర్వకారణం అన్నారు.'మిస్సైల్ మ్యాన్'గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామా న్య ప్రజ్ఞాశాలి.

రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. పదవీకాలం ముగిసిన అనంతరం విద్యార్థి లోకానికి అత్యంత చేరువయ్యారు. అదేవిధంగా పిల్లలను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న శ్రీవిద్యా యాజమాన్యం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# గన్నవరంలో దివ్యాంగుల దేవాలయమే స్పందన



గన్నవరం, జూలై 19, మేజర్ న్యూస్ : గన్నవరం ప్రాంతంలో దివ్యాంగుల దేవాలయమే స్పందన మానసిక కేంద్రమని గుంటూరు జిల్లాకు చెందిన లెక్చరర్ ఒదేల పద్మావతి అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెం లో ఉన్న స్పందన మానసిక వికాస కేంద్రం లో శుక్రవారం పద్మావతి జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ స్పందన బాలల మధ్యలో పుట్టిన రోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్న దాంట్లో ఈ సమాజానికి సహాయం చెయ్యాలని అప్పుడే జీవితానికి సార్థకతని, స్పందన లో దివ్యాంగ బాలలకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు అందించడం చాలా గొప్ప సేవని పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ ఎంతో మానవత్వంతో పాటు గా విశాలమైన హృదయం కలిగిన పద్మావతి స్పందన బాలల మధ్యలో పుట్టిన రోజు జరుపుకోవడం ఎంతో అభినందనీయమని ఆమె అన్నారు పద్మావతి మరిన్ని పుట్టిన రోజు లు జరుపుకోవాలని ఎన్నో సేవాకార్యక్రమాలు చేసి దాతృత్వాన్ని చాటుకోవాలని రజిత వెంకట్ ఆకాంక్షించారు. అందరూ సహకారంతో స్పందన లో ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలను అందించడం జరుగుతుందని భవిష్యత్తులో మరింత సహకారాలు అందించినట్లయితే మరిన్ని సేవాకార్యక్రమాలు చెయ్యడానికి అవకాశం ఉంటుందని రజిత వెంకట్ అన్నారు. అనంతరం పద్మావతి అచ్చిరెడ్డి దంపతులకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది. స్పందన బాలలకు స్వీట్లు పండ్లు పుస్తకాలు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో హైదరాబాద్ కి చెందిన శ్రీనాథ్ ప్రింటింగ్, ప్యాకింగ్ డిజైనర్ మేడా నరేష్ స్పందన సిబ్బంది పాల్గొన్నారు.



## సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఆషాడ మాస సారె

### వ్యాస మహర్షి జయంతి వేడుకలు

గన్నవరం, జూలై 19, మేజర్ న్యూస్ : గన్నవరం మండలం, సూరంపల్లి గ్రామం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాఢ మాస సారె, వ్యాస మహర్షి జయంతి వేడుకలు( గురు పౌర్ణమి) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 280మంది భక్తులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం కృష్ణాజిల్లా సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 రోజులలో 25 మండలాల్లో 468 గ్రామాలలో ఈ కార్యక్రమం జరుగుతుందని అనగా ఇంద్రకీలాద్రి ఇలా ఇతర గ్రామాలలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని సమరసత సేవా ఫౌండేషన్ గన్నవరం మండల సహా మహిళా కన్వీనర్ రాజేశ్వరి తెలిపారు. అందులో భాగంగా సూరంపల్లి గ్రామం గంగానమ్మ, మద్దిరావమ్మ నుండి పోతురాజు మీదగా కోదండ సీతారామాలయం అమ్మవారికి సారె సమర్పించడం జరిగిందని గన్నవరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు తెలిపారు. మహిళా కమిటీల సహకారంతో భక్తులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో జై దుర్గా నామస్మరణతో సూరంపల్లి గ్రామం శ్రీ కోదండ సీత రామాలయం అమ్మవారి వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సూరంపల్లి గ్రామ కన్వీనర్ మల్లంపాటి వెంకటేశ్వరరావు, గ్రామ సహా కన్వీనర్ బెజవాడ మధుగారు, ముస్తాబాద్ ఎస్సీ ఎస్టీ కమిటీ మెంబర్ బౌతుల నాగరాజు, మహిళా కమిటీలు, గ్రామ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## విమానాశ్రయం నుంచి పలు సర్వీసులు ఆలస్యం



గన్నవరం, జూలై 19, మేజర్ న్యూస్ : గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి పలు సర్వీసులు ఆలస్యంగా నడవనున్నట్లు ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ ఏకే లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ.. గన్నవరం నుంచి ప్రతి రోజూ 23విమాన సర్వీసులు వివిధ ప్రదేశాలకు బయలుదేరాల్సి ఉండగా మైక్రోసాఫ్ట్ సాంకేతిక లోపం వల్ల కేవలం 12 విమానాలు మాత్రమే బయలుదేరాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో విమాన సర్వీసులకు ఇదే పరిస్థితి ఉందని తెలిపారు.

## వర్షం వస్తే చాలు వారపు సంత అంటే బెంబేలెత్తిపోతున్న దుకాణదారులు




పెదన, మేజర్ న్యూస్ : శుక్రవారం అంటే చాలు పట్టణంలో సంత జరుగుతుందని ఆ సంతికి వెళితే అన్ని రకాల పూల మొక్కలు, ఎండు చేపలు, ఎండు రొయ్యలు, నిత్యవసర సరుకులు ఒకటి ఏమిటి ఇలా అనేక రకాల వస్తువులు అక్కడ లభిస్తూ ఉంటాయి.అందువల్ల మహిళలు చుట్టుపక్కల పల్లెల నుండి అనేకమంది వస్తూ ఉంటారు. నేటి నవయుగ కాలంలో ఎంతోమంది షాపింగ్ మాల్స్ కి వెళ్తూ ఉంటారు. వారికి ఈ సంత గురించి తెలియదు ఎంతో ప్రాముఖ్యం ఉన్న ఈ సంతకు వాన పడిందంటే చాలు చిత్తడి చిత్తడి గా ఉంటుంది.దీంతో దుకాణాలు ఏర్పాటుకు కుదరక తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటారు ఈ సమస్య గత పది సంవత్సరాలుగా పురపాలక సంఘ పరిధిలో ఉన్న ఎన్నో వినతులు ఇచ్చిన పట్టించుకునే నాధుడే లేడని దుకాణదారులు వాపోతున్నారు. అంతేగాక దీనిపై మున్సిపాలిటీకి చాలా రాబడి కూడా ఉంటుంది, ఎంత రాబడి ఉన్నా దీనిపై అధికారులు దృష్టి సారించకపోవడంతో పట్టణ ప్రజలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి ఈ వారపు సంతకు ప్రత్యేకమైన ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఇటు వినియోగదారులు అటు దుకాణదారులు వాపోతున్నారు.

# ఫ్యాక్టరీలో ప్రమాదాలు నివారించాలి



**జగ్గయ్యపేట జూలై 19 మేజర్ న్యూస్ :** రాంకో, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. జగ్గయ్యపేట ఎం.ఆర్.ఓ కి వినతిపత్రం అందజేసిన సి.ఐ.టి.యు నాయకులు, ఈ సందర్బంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరరావు, మండల నాయకులు రాంప్రసాద్, కోట. కృష్ణ, మాట్లాడుతూ జగ్గయ్యపేట మండల పరిధిలో ఉన్నా వివిధ ఫ్యాక్టరీలో, కర్మాగారంలో పనిచేసే కార్మికులకు కనీస భద్రత, కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వట్టివి జరుగుతున్నా లేబర్ కమిషన్ అధికారులు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవరించడం దుర్మార్గమని అన్నారు. పది రోజుల క్రితం బూదవాడ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం జరిగి 16 మంది తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన లో నలుగురు చనిపోయారు. మరి కొంత మంది చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన మరువక ముందే ధర్మవరప్పాడు గ్రామంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో ఒక కార్మికుడు చనిపోవడం జరిగింది. తరచూ ఇటువంటి ఘటనలు ఫ్యాక్టరీలో జరుగుతుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు.లేబర్ కమిషన్, అధికారులు ఫ్యాక్టరీ యాజమాన్యాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఫ్యాక్టరీలో కార్మికులకు కనీస భద్రత కల్పించాలని, ప్రమాదాలు నివారించాలని అధికారులను కోరారు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగి చనిపోయిన కార్మికుడు మూఢావత్తు నాగులు మృతి దేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో సందర్శించి వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరరావు, మండల నాయకులు వి.రాంప్రసాద్, కోట.కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి. గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని స్ఫూర్తితో సమాజ సేవలో పవన్ కళ్యాణ్



## అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

చల్లపల్లి మేజర్ న్యూస్ : జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ వివేకానందుని స్ఫూర్తితో సమాజ సేవ చేస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం చల్లపల్లి బస్టాండ్ సెంటరులో జనసేన పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తితో మానవ సేవ, సమాజ సేవ చేయాలనే ఆలోచనతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని, ఆయన ఎలాంటి స్వార్థ చింతన లేని గొప్ప నాయకుడని తెలిపారు. కల్మషం లేని పవన్ కళ్యాణ్ సారథ్యంలో పనిచేస్తున్న జన సైనికులు తెల్ల కాగితం లాంటి వారన్నారు. సమున్నత ఆశయాలతో సమాజాన్ని సంస్కరించాలనే అత్యున్నత భావనతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనసేన పార్టీని నమ్ముకొని పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత నమోదు ద్వారా వారికి బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. చల్లపల్లిలో గత ఏడాది సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పసుపులేటి రవిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి తోట మురళీకృష్ణ, పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, సీనియర్ నాయకులు బాదర్ల లోలాక్షుడు, నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, నాయకులు జీవీ తాతారావు, షేక్ నసీంఘోరి, పసుపులేటి రవికుమార్, అడపా రాంబాబు, అడపా రవి, గోళ్ళ ప్రసాద్, ఉరిమి మణికాంత్, యడ్లపల్లి లక్ష్మణరావు, పినిశెట్టి నిరంజన్, పసుపులేటి శ్రీను, రంజిత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డిని తక్షణం అరెస్ట్ చేయాలి




## మీడియాపై దూషణలు గర్హనీయం

## కలెక్టరేట్ ఎదుట నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన

## రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు సంఘీభావం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పలేక మీడియా యాజమాన్యాలు, జర్నలిస్టులపై ఇష్టమొచ్చినట్టు దూషణలకు దిగడం పై జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. విజయసాయిరెడ్డి చేసిన దూషణలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు చేస్తున్న ఉద్యమం రోజు రోజుకీ ఉధృతమవుతోంది. ఇందులో భాగంగా కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జర్నలిస్టులు గళమెత్తారు. మచిలీపట్నం మీడియా మిత్రులు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శాంతియుత నిరసన తెలియజేశారు. నోటి నల్ల రిబ్బన్లు పెట్టుకుని కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట జర్నలిస్టులు చేసిన నిరసనకు వివిధ రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. జర్నలిస్టులతో కలిసి వారు కూడా తమ గళం వినిపించారు. మీడియాపై దూషణలకు పాల్పడిన విజయసాయిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శన అనంతరం కలెక్టరేట్ నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లిన జర్నలిస్టులు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావును కలిసి విజయసాయిరెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఓ మహిళా అధికారిణితో ఆయనకున్న అక్రమ సంబంధం ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిన విజయసాయిరెడ్డి మీడియాను బెదిరించేలా వ్యాఖ్యలు చేశారని, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి మీడియాను దూషించడం కేవలం బెదిరింపు చర్యలేనని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ అన్నారు. రాజద్రోహం కేసు కింద విజయసాయిరెడ్డిని అరెస్ట్ చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపిచంద్ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ మతీన్, ఏఐటీయుసీ జిల్లా నాయకులు లింగం ఫిలిప్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం (చంటి), జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, టీడీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పీవీ ఫణికుమార్, సీనియర్ జర్నలిస్టులు సోమేశ్వరరావు, నంగేగడ్డ బాబు, ముదిగొండ శాస్త్రి, దాసరి రాంబాబు, బడే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఫ్రైడే - డ్రైడేగా పాటించాలి

**కంచికచర్ల జూలై 19 మేజర్ న్యూస్ :** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షలను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రతి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని కంచికచర్ల మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించినట్లు ఈవో పి ఆర్ డి బి. శ్రీనివాసరావు తెలియజేశారు. శుక్రవారం ఆయన కంచికచర్ల,గొట్టుముక్కల.గండేపల్లి,కీసర గ్రామాలలో పర్యటించి ఇంటింటికీ వెళ్లి, నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలతో మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండిలలోని నీటిని రెండు రోజుల కొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉండకూడదని, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ళు పరిసరాల్లో వుంచకుండా చూసుకోవాలని తెలిపారు.కాలువలలో నీరు పారె విధంగా చూడాలని కాలువలకు అడ్డంగా రాళ్ళు, జాలీలు వంటివి అడ్డంగా పెడితే నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతాయి అన్నారు కనుక మనం మన చుట్టూ ప్రక్కల పరిసరాలను శుబ్రపరుచుకొవలని సూచించారు. పంచాయితీ వారు మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఎక్కడా చెత్త ఉంచరాదు ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డు కు తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, ఎ ఎన్ ఎం లు, యంఎల్‌హెచ్‌పిలు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీకి జరిమానా



**జగ్గయ్యపేట జూలై 19 మేజర్‌న్యూస్ :** మండలంలో అనుమంచిపల్లి గ్రామ స్టాక్ యార్డ్ నుంచి వస్తున్న ఏపి 39 యూక్యూ 5697 అశోక్ లేలాండ్ లారీని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్, సిబ్బంది నిలుపుదల చేసి సమీపంలో ఉన్న వే బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లి కాటా వేయించి పరిశీలించగా 17. 04 టన్నులు అధికంగా ఇసుకను రవాణా చేస్తున్న గుర్తించటం జరిగింది. వాస్తవంనకు అనుమంచిపల్లి సాండ్ స్టాక్ యార్డులో ఇచ్చిన ట్రాన్సిట్ పర్మిట్ ప్రకారం లారీలో 20 టన్నులు ఇసుక వుండవలసి ఉండగా 37.04 టన్నులు ఇసుక ఉన్నట్లు గుర్తించటం జరిగింది. అధికంగా 17.04 టన్నులు ఇసుకను అక్రమంగా లోడు, రవాణా చేస్తున్నట్లు గుర్తించి టన్నుకు 2000 రూపాయలు చొప్పున మొత్తం 17.04 టన్నుల ఇసుక గాను మొత్తం 34800-/- రూపాయలు జరిమానా గా ఇన్స్పెక్టర్ వసూలు చేయడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన పరిమాణం కంటే అధికంగా ఇసుకను రవాణా చేసిన, ఇతర రాష్ట్రాలకు ఇసుకను రవాణా చేసిన, అనధికారికంగా నిల్వ చేసినట్లయితే వారి మీద చర్యలు తప్పవని జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ తాము నివసిస్తున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి పి.సువర్ణరాజు సూచించారు. మలేరియా వ్యతిరేఖ మాసోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం చల్లపల్లి సచివాలయం - 4 పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా నీటినిల్వలు లేకుండా నీటివాడకం పాత్రలను శుభ్రపరచుకుని ఆరబెట్టుకోవాలని తెలిపారు. క్లోరినేషన్ చేసిన తాగునీరు, కాచిచల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. వైద్యసిబ్బందితో కలిసి ఇంటింటి ఫీవర్ సర్వేచేసి దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పివి.మాధవేంద్రరావు, ఎంపీహెచ్ఎస్ ఎన్.కమలాకరరావు, ఎంపీహెచ్ఎలు పి.రాజబాబు, ఎ.జసంతి, ఎంఎల్ హెచ్ పీలు ప్రవల్లిక, గౌతమి, సునీత, ఆశా కార్యకర్తలు రత్నకుమారి, రమ్యశ్రీ, లలితలు పాల్గొన్నారు. మురుగుగుంటల్లో ఎబేట్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు.

# కనుమరుగవుతున్న ఉత్తరం






**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పోస్ట్‌మేన్ లేని ఊరు వేస్ట్‌రా కన్నా అని ఒక సిని కవి పాటను రచించాడు. నేడు ఆ పాటకు విలువ లేకుండా పోతుంది. నేడు పెరిగిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్తరం అందుబాటులో ఉన్నా దాని వినియోగం మాత్రం మచ్చుకైనా కనిపించడం లేదు. ఈ మధ్యకాలంలో ఉత్తరాలు చాలా వరకు ప్రభుత్వ కార్యాలయాలలో మాత్రమే కనిపిస్తున్నాయి. గతంలో శుభకార్యమైన, విషాదకరమైన సంఘటనలు అయిన ఉత్తరాల ద్వారా సమాచారం ఇచ్చేవాళ్ళం. పూర్వం లేఖలను కాగితాలపై రాసి పాపురాలతో పంపేవారు. తదనంతరం పోస్ట్ ఆఫీసులు ఏర్పడి ఉత్తరాలను పోస్ట్‌మ్యాన్‌లు ఆ రోజుల్లో కోడి కూతతో లేచి ఊరుఊరా తిరుగుతూ ఉత్తరాలను అందించేవారు. మనం పాత సినిమాలో చూసినట్లుగా ఉత్తరంలో డబ్బులు, ముఖ్యమైన కాగితాలు కూడా చేరవేసేవారు. కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులకు అనుగుణంగా టెలిగ్రామ్, టెలిఫోన్ తదనంతరం సెల్‌ఫోన్, ప్రస్తుతం స్మార్ట్ ఫోన్లు వచ్చాయి. సెకన్‌లో యోగాక్షేమాలు, సమాచారం తెలుసుకుంటున్నాం. మనీ కూడా ఫోన్ పే, గూగుల్ పే వాడుతూ పోల్యూషన్ కూడా అధికం చేసుకుంటూ నేడు అందరికి ఫోన్‌లు అందుబాటులోకి వచ్చాయి. దీనితో సిగ్నల్స్ కోసం టవర్స్ వాడకం ఎక్కువ కావడం దీని వల్ల పిచ్చుకలు మొదలైన పశుపక్షాదులు రేడియేషన్ వల్ల కనుమరుగైపోతున్నాయి. తద్వారా పర్యావరణ సమతుల్యతలు ఏర్పడుతూ ప్రకృతి వైపరిత్యాలు సంభవిస్తున్నాయి. కాబట్టి ఫోన్ సాధ్యమైనంత వరకు పరిమితంగా ఉపయోగించడానికి ప్రయత్నిస్తూ, ఉత్తరాల ద్వారా కూడా సమాచారం చేరవేస్తూ పూరతన పద్ధతులను కాపాడుకుందా. గతంలో ఉత్తర ప్రత్యుత్తరాల కోసం ఎదరుచూసే వాళ్ళం. రాజుల కాలం నుంచి స్వాతంత్ర్య సమరయోదుల వరకు ఉత్తరాల ద్వారానే సమాచారాలు చేరవేసేవారు. కాలంతో పాటు కార్డులకు కాలం చెల్లింది. తపాలా శాఖ రూపురేఖలు మారాయి. కొత్త సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కప్పుడు ఉత్తరాలు పోస్ట్ కార్డులు, మనీయార్డర్‌లు మోసుకువచ్చిన ఇప్పుడు సరుకు రవాణా ఇ- కామర్స్ డెలివర్లు, బ్యాంకింగ్‌లు, కొరియర్ లు, భీమా, పెంక్షన్, పాస్‌పోర్టు, ఆధార్, టిటిడి టికెట్లు, అత్యధిక శాతం డ్రైవింగ్ లైసెన్స్, ఎటిఎం కార్డులు, బ్యాంక్ చెక్ బుక్స్, స్టూడెంట్ బుక్స్, ప్రస్తుతం బిజినెస్ మేల్స్, స్పీడ్ రిజిస్టర్ మేల్స్ లో పెరిగాయి. బట్వాడా తదితర సేవలు అందిస్తుంది. ఆర్థిక అవసరాల రీత్యా ప్రస్తుతం వాణిజ్య వ్యాపార సేవలతో లాభాలు అర్జించే పనిలో పడింది. తపాలా శాఖ 160 సంవత్సరాల సేవలందించిన టెలిగ్రామ్ 5 ఏళ్ళ క్రితం కనుమరుగైంది. ఇంటర్ నెట్, సెల్ ఫోన్లు అందుబాటులోకి రావడంతో ఉత్తరాలు పోస్ట్‌కార్డులకు బ్రేక్ పడింది. ఈ-మేయిల్స్, ఎస్.ఎం.ఎస్ లు మురిపించగా మనియార్డర్‌లు డిజిటల్ బ్యాంకింగ్ మింగేసింది. ఆధునిక, సాంకేతిక విప్లవంతో మనుగడ ప్రశ్నార్ధకం అయ్యింది. తపాలా శాఖ కూడా ఆధునీకతను ఉపయోగించుకుని వినూత్న ఆలోచనలతో సరికొత్త సేవలకు ముందడుగు వేసింది. పోస్టల్ సిబ్బందిని సరుకు రవాణా, ఇ- కామర్స్, డెలివరీ లకు వినియోగించుకుంటుంది. మరోవైపు బ్యాంకింగ్ బాధ్యతలను కూడా చేపట్టి ప్రజలకు మరింత చేరువైయ్యేందుకు పోస్ట్‌కార్డు, ఆధార్ నమోదు, తదితర సేవలను అందిస్తుంది. ఉత్తరాలు, పోస్ట్ కార్డులు, ఇన్-ల్యాండ్ కవర్లు, కనుమరుగవుతున్నాయి. తపాలా శాఖ సాంకేతిక పరిజ్ఞానంతో సాధారణ ఉత్తరాలు బట్వాడాపై దృష్టి సారించింది. పోస్ట్ బాక్సులు సకాలంలో క్లియరెన్స్ చేసేందుకు స్మార్ట్ ఫోన్‌తో స్కానింగ్ నిర్వహిస్తుంది. కమ్యునికేషన్ పెద్దగా విస్తరించని కాలంలో ఉత్తరమే మనుషుల మధ్య వారధి. ఉత్తరాలే సమాచారాన్ని తెలియచేసే సాధనాలు. ఒక మనిషి అందచేసే వాహికలు 1990 వరకు ఏమైనా ఉత్తరాలు వచ్చాయా అని పెద్దలు, పిల్లలు ఇంటికి రాగానే అడిగేవారు. వెళ్ళగానే కార్డు ముక్క రాయి అని క్యాంపస్‌కు వెళ్ళే పిల్లలతో తల్లిదండ్రులు చెప్పేవారు. ఇంటిలో ఒక ప్రక్కన ఉత్తరాల గుత్తి వేలాడుతూ ఉండేది. లేకపోతే గూట్లో పాత ఉత్తరాలు పోగుబడి ఉండేవి. అంతగా ఉత్తరాలు రాసుకునే సాంప్రదాయం తెలుగువారి జీవితంలో అంతర్భాగమై ఉండేది గతంలో మనసైన మనిషికి ఉత్తరాలు రాసుకునేవాళ్ళు. వారి ఉత్తరం కోసం ఎదురుచూడడం ఓ అనుభూతి. సాహిత్య ప్రక్రియగా ఉత్తరం అనన్యమైంది. ఉత్తరాల రూపంలో వచ్చిన కథలు, నవలు, అనేకం ఉన్నాయి. ఇక ప్రత్యేకించి ప్రేమ ప్రేమగా మనస్సులోని మమతను అంతా రంగరించి రాసిన చలం జఫర్సన్ తన జీవితంలో దాదాపు 20 వేల ఉత్తరాలు రాసారంటే అతిశయోక్తి కాదు. వారిలో వ్యకిగత, సామాజిక, వైజ్ఞానిక, చరిత్ర, ప్రేమ కోసం, ఇట్లాంటి వాటన్నింటిని కలగలిసిన లోకంపై, మనుషులపై అతని ఆపేక్ష తెలియజేస్తుంది. జాతి వివక్షతకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీజీ రాసిన లేఖలు మానవాళిపై ఆయన మహోన్నత ప్రేమను తెలియచేస్తాయి. ఇంతటి ఘన కీర్తిని సాధించుకున్న ఉత్తరం నేడు కనుమరుగు కావడం దురదృష్టకరం.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన శిష్టకరణం సంక్షేమ సంఘం నాయకులు



**పెడన,మేజర్ న్యూస్ :** నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని శిష్టకరణం సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు వీణం. శ్రీనివాస్ తెలిపారు ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శిష్టకరణం సాధికార సమితి కన్వీనర్ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ప్రధాన అనుచరుడు అక్కుమహంతి రాజా సారథ్యంలో పెడన శిష్టకరణం నూతన కార్యవర్గం శ్రీ పోతురాజు స్వామీ వారి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి, కార్యవర్గ సభ్యులందరితో కొబ్బరికాయలు హారతి నివేదన చేసి తదనంతరం నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నీ మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపి మిఠాయిలు పంచుకుని దుశ్శాలువ తో సన్మానించడం జరిగిందని తెలిపారు. నాపై ఎంతో నమ్మకంతో ఎన్నుకున్నందుకు తమ సంఘం అభివృద్ధికి కట్టుబడి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డా.బండారులంక వెంకటేష్ యండి,ఏలూరిలక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, కోశాధికారి వీణం ప్రసాదరావు, సహ కార్యాధర్శి ఏలూరి బాలాజీ,వీణం అయ్యప్ప, సభ్యులు పట్టిసపు పవన్ కళ్యాణ్,వీణం బుజ్జి,నాగేశ్వరరావు ఆటో, నాగేశ్వరరావు టైలర్, సలహాదారులు నరసింహా రావు,నూకరాజు,నాగయ్య, బండారులంక పున్నయ్య, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు ఉన్నారు.




## కుళ్ళిన ఫాస్ట్ ఫుడ్స్ ఫ్రైడ్

### రైస్ వాసన రావటంతో ఆందోళన చేసిన యువకులు

### పుట్టగొడుగుల అనుమతులు లేకుండా పుట్టుకొచ్చిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై నిఘా కరువు

**ఇబ్రహీంపట్నం, జూలై 19, మేజర్ న్యూస్ :** పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఫ్రైడ్ రైస్ వాసన రావటంతో కుళ్ళిపోయినట్లు గ్రహించి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు యువకులు. సేకరించిన సమాచారం ప్రకారం పశ్చిమ ఇబ్రహీంపట్నం పెట్రోల్ బంక్ సమీపంలోని దీప ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో యువకులు ఫ్రైడ్ రైస్ ఆర్డర్ చేశారు. దాన్ని తీసుకొని ఇంటికి వెళ్లి తిందామని తెరచి చూడగా కుళ్ళిన వాసన వచ్చింది. దీంతో ఫ్రైడ్ రైస్ పాడై పోయిందని గ్రహించిన యువకులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో యువకులు తనిఖీలు చేయగా ఫ్రిజ్లో పాడైపోయిన అన్నం, ఇతర ఆహార పదార్థాలు దర్శనమిచ్చాయి.దీంతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యాజమాన్యం పాడైపోయిన ఆహార పదార్థాలను వండి అమ్ముతున్నారని యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా వ్యవహారం సాగుతుందని తెలుస్తోంది. యువకుల ఆందోళనతో పోలీసులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని తీసుకెళ్లి తిరిగి పంపేశారు. ఇబ్రహీంపట్నంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై అధికారుల నిఘా కారవడం, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో కల్తీ, కుళ్ళిన ఆహార పదార్థాలు ఇష్టారాజ్యంగా వ్యాపారం జరుగుతుంది. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ హోటల్స్, చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



## రాంకో సిమెంట్ కార్మికుడు ప్రమాదంలో మృతి

**జగ్గయ్యపేట జూలై 19 మేజర్ న్యూస్ :** మండలంలో జయంతి పురం గ్రామంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో గ్యారేజీ సమీపంలో హైవిసి (రోడ్డును శుభ్ర) యంత్రం రివర్స్ వెళ్తున్న సమయంలో డ్యూటీలో ఉన్న కార్మికుడు మూధావత్తు నాగులుకి వాహనం డీకొనటంతో కిందపడగా తలకు దెబ్బ తగలటంతో స్దానిక ప్రైవేటు హస్పటల్ లో చూపించి విజయవాడ తరలిస్తుండా మార్గమధ్యలో మృతి చెందారు. మృతి చెందిన నాగులు కుటుంబ సభ్యులకు ఫ్యాక్టరీ యాజమాన్యం రు.50 లక్షలు పరిహారంగాను, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. జిల్లాలోని వివిధ పరిశ్రమల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. పార్టీ ప్రతినిధులు ఘటనాస్థలిని పరిశీలించి మృతుని కుటుంబానికి పరామర్శించారు.

## కొండపల్లి మున్సిపాలిటీ విధులు నిర్వహిస్తున్న టెక్నికల్ సిబ్బంది ఆవేదన



**ఇబ్రహీంపట్నం, జూలై19, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న టెక్నికల్, సిబ్బంది అనగా ఎలక్ట్రిషన్, ఫిటర్, హెల్పర్లు, కంప్యూటర్ ఆపరేటర్స్ విధులు నిర్వహిస్తున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎన్నో సంవత్సరాలు నుండి జీతాల విషయంలో అన్యాయం జరుగుతుంది. ఈ విషయంపై గత కమిషనర్లకు చెప్పిన, గత పాలకులకు చెప్పిన పట్టించు కోలేదు. ఎవరి కేటగిరి వారికి కల్పించకుండా అందరికీ నాన్ పిహెచ్ అని పెట్టి ఆప్కాస్ నుండి నెలకు రూ 15 వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. ప్రక్క మున్సిపాలిటీ లో అనగా జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు మున్సిపాలిటీ లలో రూ 18 వేల 5 వందల నుండి రూ 22 వేలు కేటగిరి పరంగా ఆప్కాస్ నుండి చెల్లిస్తున్నారు. అయ్యా మాకు ఈ పని తప్ప వేరే పని తెలియదు. గత 20 సంవత్సరాలుగా ఇందులోనే పనిచేస్తున్నాము. మా యందు దయవుంచి అధికారులతో మాట్లాడి మాకు న్యాయం చేయండి అంటు వేడుకుంటున్న కొండపల్లి మున్సిపాలిటీ విధులు నిర్వస్తున్న టెక్నికల్ సిబ్బంది.

## డాన్ బాస్కోలో సామూహిక అక్షరాభ్యాసం

### పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించిన ఎంఈఓ పుష్పలత



**ఇబ్రహీంపట్నం జూలై 19, మేజర్ న్యూస్ :** గుంటుపల్లి డాన్ బాస్కో ఉన్నత పాఠశాలలో పిల్లలకు సామూహిక అక్షారాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాఅధికారిణి పుష్పలత పాల్గొన్నారు. ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పిల్లలచేత అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ఈ ప్రపంచాన్ని మార్చేశక్తి కేవలం చదువుకు మాత్రమే ఉందన్నారు. పిల్లల చదువుల పై తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు, మొలకువలు గురించి అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫా.ప్రకాష్ మాట్లాడుతూ చదువు మనిషి జీవితానికి ఒక నిచ్చెన లాంటిది అన్నారు. ఎంత చదివి ముందుకు వెళ్ళితే అంత జీవితంలో ఎంత స్థాయికి తీసుకు వెళ్తుందన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫా జార్జ్, క్యాంపస్ ఇన్ ఛార్జ్ వై.వి.రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.